

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.


సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 429 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 16 ఏప్రిల్ 2026 | వెల : 4/-

## 24ఏళ్లలో మోదీపై ఒక్క అవినీతి మచ్చ లేదు

- టీఎంసీ దోచుకున్న ప్రతి పైసా తిరిగి వసూలు చేస్తాం: అమిత్ షా
- బంగాల్‌లో ఎన్నికల ర్యాలీలో అమిత్ షా
- టీఎంసీ సర్కార్‌పై విమర్శలు
- అధికారంలోకి వచ్చాక గుర్ఖా నేతలపై కేసుల ఉపసంహరించుకోవాలని హామీ



## మాతృమూర్తి పేరిట మొక్క నాటాలి


- ఈ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలి'
- ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి
- నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపు





## డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

- లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడి
- అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం: నిర్మలా సీతారామన్



### కుప్పలు, తెప్పలుగా అప్పలు చేస్తున్న

## రేవంత్‌ను నిలదీయాలి

- బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర యేండ్ల కాలం అయింది
- ఎన్నికల ముందు అడ్డగోలుగా ఇచ్చిన హామీలు ఇంకా నేరవేర్చలేదు
- కాంగ్రెస్ హామీలతో గ్రామాల్లో అమాయక ప్రజలు నమ్మి మోసపోయారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మేడ్చల్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బద్నాం చేయడానికి కుప్పలు, తెప్పలుగా అప్పులు చేస్తున్న రేవంత్ రెడ్డిని నిలదీయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో పలువురు కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర యేండ్ల కాలం అయిందని, ఎన్నికల ముందు అడ్డగోలుగా - మిగతా3లో

### మారనున్న రాజకీయ

# ముఖచిత్రం

- రాష్ట్రంలో కొత్తగా 9 లేదా 10 లోక్‌సభ స్థానాలు
- 2011 జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన
- ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలు వేరుచేసి కొత్తగా మరో రెండు స్థానాలు
- మహిళా నేతలకు పెరగనున్న రాజకీయ ప్రాధాన్యత




హైదరాబాద్

పునర్విభజన బిల్లుతో తెలంగాణలో లోక్‌సభ నియోజకవర్గాల రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలను విభజించి కొత్తగా మరో 9 లేదా 10 లోక్‌సభ స్థానాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో రాష్ట్రంలో లోక్‌సభ నియోజకవర్గాల స్థానాల సంఖ్య 17 నుంచి 26 లేదా 27కు పెరిగే అవకాశాలున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నగరం కీలకంగా నిలుస్తుంది. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 జనాభా లెక్కలను ఆధారంగా తీసుకుంటున్నారు. ఆ సమయంలో తెలంగాణ ప్రాంతంలో పది జిల్లాలున్నాయి. వీటిలో అత్యధికంగా రంగారెడ్డి ఉమ్మడి జిల్లా 52,96,741 - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

- అమర్‌నాథ్ యాత్రకు ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా లక్షలాది భక్తులు
- ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్న అధికారులు



## నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నాం

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం మద్దతు ఇస్తున్నాం
- బిల్లు ప్రవేశపెడుతున్న విధానంపైనే మాకు అభ్యంతరం
- రాజకీయ దురుద్దేశంతో ఈ బిల్లు తెస్తున్నారు
- బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలన్నీ పోరాడుతాయి: ఖర్గే

### గుట్టుగా రీఫిల్లింగ్

# దందా!

- అక్రమ దారుల్లో గ్యాస్ వ్యాపారులు
- గృహావసరాల సిలిండర్లు పక్కదారి
- వాణిజ్య సిలిండర్లలోకి రీఫిల్లింగ్ చేస్తూ అధిక ధరకు విక్రయాలు
- సరఫరా జాప్యం సాకుతో కొంత దందా షురూ చేసిన గ్యాస్ ఏజెన్సీలు!



హైదరాబాద్

గ్యాస్ సిలిండర్ల అవసరాలను అడ్డం పెట్టుకొని కొందరు అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నారు. హోటళ్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లు, ఇతర వాణిజ్య సంస్థల నుంచి ఉన్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని, కొందరు వ్యక్తులు సబ్సిడీతో కూడిన గృహ వినియోగ ఎల్‌పీజీని అక్రమంగా వాణిజ్య సిలిండర్లలోకి మళ్లించి, వాటిని అధిక ధరలకు అమ్ముతున్నారు. దాని ఫలితమే గృహ వినియోగానికి అందుబాటులో ఉన్న గ్యాస్ కొరత ఏర్పడుతుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల సరఫరాలో జాప్యం కూడా ఈ అక్రమ వ్యాపారం పెరగడానికి పాక్షికంగా దోహదపడుతోంది. అది కేవలం గృహ వినియోగం కోసమే అని అనుమానం రాకుండా ఉండేందుకు దానిని నేరుగా హోటళ్లకు అమ్ముతున్నారు. ఇటీవల - మిగతా3లో

### నిప్పుల వర్షం కురిపిస్తున్న

# భానుడు

- 43 డిగ్రీలకు చేరిన గరిష్ట ఉష్ణోగ్రత
- తెలంగాణ రాష్ట్రంలో దారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు
- రాష్ట్రంలో ఎండతీవ్రతతో 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు
- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ
- జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల సూచనలు



హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకు పైగా నమోదవుతన్నాయి. రానున్న మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఒకవైపు ఎండల తీవ్రత మరో వైపు ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. ఉదయం 10 గంటలు దాటిందంటే ప్రజల ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు బయపడతున్నారు. నిన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 43.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిర్మల్ జిల్లా తానూర్ 43.5 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా భీంగల్ 43.5 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇవాళ, రేపు, ఎల్లుండి - మిగతా3లో



## మన తలలపై వేలాడుతున్న కత్తి మనపైనే పడింది

- డీలిమిటేషన్‌పై భగ్గుమన్న తమిళనాడు సీఎం
- తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు చారిత్రక అన్యాయం వెల్లడి
- బీజేపీ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని వ్యాఖ్య
- ఏప్రిల్ 16న నల్లజెండాలతో నిరసనకు పిలుపు

# 24ఏళ్లలో మోదీపై ఒక్క అవినీతి మచ్చ లేదు



బంగాల్‌లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తృణమూల్ కాంగ్రెస్ దోచుకున్న ప్రతి పైసాను వడ్డీతో సహా తిరిగి వసూలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. 24 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆయనపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉత్తర బంగాల్‌లోని జల్పాయ్?గుడి జిల్లా రాజ్‌గంజ్‌లోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. "ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికారం నుంచి వైదొలగడం ఖాయం. ఆ ప్రక్రియను ప్రారంభించే బాధ్యత ఇక్కడ నుంచే ప్రారంభమవుతుంది. ప్రధాని మోదీ గుజరాత్‌లో 12 ఏళ్లు పాలించారు. కేంద్రంలో మరో 12 ఏళ్లుగా నాయకత్వం వహిస్తున్నారు. అయినా సరే ఒక్క రూపాయి అవినీతి ఆరోపణ కూడా ఎదుర్కోలేదు. బంగాల్?లో బీజేపీని అధికారంలోకి తీసుకురండి. టీఎంసీ నాయకులు ప్రజల నుంచి దొంగలించిన ప్రతి పైసాను, వడ్డీతో సహా మేం తిరిగి రాబడతాం" అని అమిత్ షా తెలిపారు.

**టీ తోట కార్మికులకు భూ హక్కులు**

బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీచర్ల నియామక స్కాంలో రూ.300 కోట్లు, ఉత్తర బంగాల్? వరద సహాయ నిధుల్లో రూ.100 కోట్లు దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అమిత్? షా హెచ్చరించారు. ఉత్తర బంగాల్? మూడు 'టీ'లతో (టీ, టింబర్, టూరిజం) ప్రసిద్ధి చెందిందని, కానీ సీఎం మమతా నాలుగో టీగా బీజేపీ కార్యకర్తల కన్నీళ్లను జోడించారని విమర్శించారు. ఉత్తర బంగాల్ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. టీ తోట కార్మికులకు భూ హక్కులు కల్పించి వారిని భూస్వాములుగా మారుస్తామని వెల్లడించారు. టీఎంసీ గూండాలను గుర్తించి చట్టం ముందు నిలబెట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం (ఈవీఎం)లో కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు.

**'లవ్, ల్యాండ్ జిహాద్‌కు ముగింపు పలుకుతాం'**

ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని, అప్పుడు బంగాల్ అంతటా ఎవరూ నాలుగు వివాహాలు చేసుకోలేరని అమిత్ షా తెలిపారు. తాము లవ్, ల్యాండ్ జిహాద్?కు ముగింపు పలుకుతామని అన్నారు. అలాగే మహిళలకు ప్రతి నెలా రూ. 3 వేలు, నిరుద్యోగ యువతకు రూ. 3000 ఇస్తామమని చెప్పారు. తల్లులు, సోదరీమణులు ప్రభుత్వ బస్సుల్లో టికెట్లు కొనాల్సిన అవసరం ఉండదు, వారు ఉచితంగా ప్రయాణించగలుగుతారుని అన్నారు.

**అధికారంలోకి వచ్చాక కేసుల ఉపసంహారణ : అమిత్ షా**

అధికారంలోకి వచ్చిన వెంటనే డార్జిలింగ్?లోని గూర్ఖాలాండ్ సమస్య పరిష్కారానికి రాజ్యాంగబద్ధంగా శాశ్వత పరిష్కారం చూపుతామని అమిత్? షా తెలిపారు. గతంలో జరిగిన హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో గుర్ఖా సోదరులపై వేల సంఖ్యలో తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని ఉపసంహరిస్తామని స్పష్టం చేశారు. గుర్ఖా సమస్య పరిష్కారం కోసం గతంలో దిల్లీలో నిర్వహించిన మూడు సమావేశాలకు మమతా హాజరు కాలేదని ఆరోపించారు. మధ్యవర్తిని నియమించినప్పటికీ ఆమె సహకరించలేదని విమర్శించారు. రాష్ట్రంలో చొరబాట్లు, గూండా రాజ్యం, మాఫియా వ్యవస్థకు ముగింపు పలుకుతా మని పేర్కొన్నారు. బంగాల్‌లో మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశ ఏప్రిల్ 23 కాగా, రెండో దశ 29న పోలింగ్ జరగనుంది. మే 24న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2021 బంగాల్ ఎన్నికల్లో టీఎంసీ 213 అసెంబ్లీ సీట్లు రాగా, బీజేపీకి 77 స్థానాల్లో గెలుపొందింది. ఈసారి ఎలాగైనా అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని చూసుస్తోంది. అటు టీఎంసీ కూడా అదే ప్రయత్నంలో ఉంది.

# నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నాం

డీలిమిటేషన్ బిల్లుకు సంబంధించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రం అనుసరిస్తున్న విధానంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు. బుధవారం దిల్లీలోని ఖర్గే నివాసంలో ఇండి యా కూటమి నేతలు సమావేశమయ్యారు. 16వ తేదీ నుంచి 3రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రతిపక్ష ఇండియా కూటమి సమావేశంలో ప్రధానంగా చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఖర్గే విపక్షాలను దెబ్బతీయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ బిల్లులు తెస్తోందని ఆరోపించారు.

"మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేమంతా అనుకూలం. కానీ వారు దాన్ని తీసుకువచ్చిన విధానం పట్ల మాకు అభ్యంతరాలున్నాయి. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితం. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణిచివేయడానికే ప్రభుత్వం ఇలా చేస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మద్దతు ఇవ్వాలని మేమం తా నిర్ణయించాం. 2010 నుంచి 2023 వరకు రాజ్యాంగ సవరణకు అంగీకరించాం. పాత సవరణలనే అమలు చేయాలని కోరుతున్నాం. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) విషయంలో ప్రభుత్వం కొన్ని గిమ్మిక్కులు చేస్తోంది. పార్టీలన్నీ ఏకతాటిపై నిలిచి పార్లమెంటులో ఐక్యంగా పోరాడాలి. మేం ఈ బిల్లును వ్యతిరేకిస్తాం, కానీ మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు. ఈ బిల్లులో వారు పొందుపరిచిన విధానం చూస్తే కనీసం జనాభా లెక్కల ప్రక్రియను కూడా పూర్తి చేయకుండానే డీలిమిటేషన్ అంశాన్ని



చేర్చారు. రాజ్యాంగ అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వ్యవస్థ తన గుప్పిట్లోకి తీసుకుంటోంది. ప్రధానంగా వ్యవస్థలు, పార్లమెంటు చేతుల్లో ఉండాల్సిన అధికారాన్ని ఎప్పుడైనా డీలిమిటేషన్ మార్చుకునే వీలుగా వారు తమ చేతుల్లోకి తీసుకున్నారు. అసోం, జమ్మూకశ్మీర్‌లో వారు ఇప్పటికే మమ్మల్ని మోసం చేశారు."

**'ఎన్నికలు వేళ ఈ ప్రక్రియ ఎందుకు?'**

మరోవైపు, కేంద్రం తీసుకువస్తున్న డీలిమిటేషన్ బిల్లు చాలా ప్రమాదకరమైనదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. "లోక్‌సభలో పార్లమెంటరీ సీట్లను 50 శాతం పెంచుతామని, అదే సమయంలో అన్ని రాష్ట్రాల్లోనూ సీట్లను పెంచుతామని కేంద్ర హోం మంత్రి, పలువురు ఇతర మంత్రులు చెప్పారు. ఈ బిల్లు ఆధారంగా అనేక రాష్ట్రాల సీట్ల నిష్పత్తి తగ్గుతుంది. జమ్ము కశ్మీర్, అసోంలో పునర్విభజన కమిషన్ పనిచేసిన తీరు చూస్తే, మెజారిటీ సాధించేందుకు ఆ కమిషన్ బీజేపీ చేతిలో ఒక పావుగా మారిందని స్పష్టమైంది. 543 పార్లమెంటరీ సీట్ల ఆధారంగా మహిళా రిజర్వేషన్ జరగాలని ప్రతిపక్షాలన్నీ కోరుకుంటున్నాయి. కొత్త జనాభా లెక్కల తర్వాత నియోజకవర్గాల పునర్విభజన చేయాలి. అలాగే, అన్ని రాష్ట్రాలు, పార్టీలను ఒప్పించి డీలిమిటేషన్ చేయాలి. ఓ వైపు తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికలు జరుగుతుండగా ఈ ప్రక్రియ ఎందుకు? డీలిమిటేషన్ కమిషన్ బీజేపీకి ఒక సాధనంగా పనిచేస్తుంది" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇస్తుంది. మహిళా బిల్లు 2023లోనే పార్లమెంటు ఆమోదం పొందింది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే రాజ్యాంగంలో భాగమైంది. అయితే, ప్రభుత్వం ఇప్పుడు పెడుతున్న బిల్లుతో మహిళా కోటాకు సంబంధం లేదు. డీలిమిటేషన్‌తో గెర్రీమాండరింగ్‌కు పాల్పడే ప్రయత్నం చేస్తోంది. గెర్రీమాండరింగ్‌తో మళ్లీ అధికా రం పొందేందుకు ప్రయత్నం చేస్తోంది. కులగణనను విస్మరిం చే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేస్తున్నారు. దక్షిణ, ఈశా న్య, వాయవ్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించం."

**మేమంతా కలిసికట్టుగా ఈ బిల్లును ఓడిస్తాం!**

ఇదిలా ఉండగా, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జరిగిన ఇండియా బ్లాక్ సమావేశం అనంతరం శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ కూడా మాట్లాడారు. "ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతుండగా, ఈ బిల్లును తీసుకురావడానికి వాళ్లు (బీజేపీ) తొందరపడుతున్న తీరు చూస్తుంటే, ఆ రాష్ట్రాల ఎంపీలు ఓటింగ్‌కు రారని వారు అనుకుంటున్నారు. కానీ అందరూ ఓటింగ్‌కు వస్తున్నారు. డీలిమిటేషన్? బిల్లుపై మేమంతా కలిసికట్టుగా నిర్ణయం తీసుకుని ఈ బిల్లును ఓడిస్తాం. అయితే, మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం మద్దతు ఇస్తున్నాం. కానీ దాని ముసుగులో వాళు ఆడుతున్న ఈ నియోజకవర్గాల పునర్విభజన ఆట చాలా ప్రమాదకరం" అని సంజయ్? రౌత్? వ్యాఖ్యానించారు.

# మన తలలపై వేలాడుతున్న కత్తి మనపైనే పడింది

ప్రత్యేక పార్లమెంటు సెషన్‌లో నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) బిల్లుకు సవరణ చేసేందుకు కేంద్రం యోచిస్తుండటంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ భగ్గుమన్నారు. ఈ సవరణ బిల్లును ప్రతిపాదించడం అనేది తమిళనాడు సహా అన్ని దక్షిణాది రాష్ట్రాలకు భారీ చారిత్రక అన్యాయం చేయడమేనని ఆయన మండిపడ్డారు. 'మన తలలపై వేలాడుతున్న కత్తి మనపైనే పడింది' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందుకు నిరసనగా గురువారం రోజు (ఏప్రిల్ 16న) తమిళనాడువ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని స్టాలిన్ పిలుపునిచ్చారు. ఇళ్లు, బహిరంగ ప్రదేశాలపై నల్లజెండాలను ఎగురవేయాలన్నారు. ఆత్మగౌరవాన్ని కోరుకునే ప్రతీ తమిళుడు నల్లజెండాలతో కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలపాలని ఆయన కోరారు.

**పార్టీలు, ఎంపీలు ఏకం కావాలి**

తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్న ఈ పెను ముప్పును సమన్వయం తో ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై డీఎంకే ఎంపీలతో పాటు అన్ని రాష్ట్రాల్లోని ఎంపీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సీఎం స్టాలిన్ వెల్లడించారు. ఇది పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన అంశం కాదని, తమ ప్రజల హక్కుల పరిరక్షణతో ముడిపడిన అంశమన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని పార్టీలు, ఎంపీలు ఏకం కావాలని పిలుపునిస్తూ ఆయన ఒక ట్వీట్ చేశారు. బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారం కోసం తమిళనాడులోని ధర్మపురికి స్టాలిన్ వెళ్లారు. అక్కడి నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డీఎంకే ఎంపీలతో ఆయన అత్యవసరంగా సమావేశమయ్యారు. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన వల్ల తమిళనాడు ఎదుర్కొనే పరిణామాలపై వారితో స్టాలిన్ చర్చించారు. ఆ వెంటనే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల డీఎంకే ముఖ్యనేతలతోనూ ఆయన సంభాషించారు. నిరసన కార్యక్రమాల నిర్వహణపై వారికి దిశానిర్దేశం చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తున్నారా ?**



'భారతదేశ వృద్ధికి దోహదపడుతున్నామనే నేరానికి తమిళనా డు, దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తున్నారా ? తమిళనాడు, దక్షిణ రాష్ట్రాలకు ఈ రూపంలో తిరిగి చెల్లిస్తున్నారా ? లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చట్టానికి సవరణ దిశగా కేంద్రం అడుగులు వేస్తే, యావత్ దక్షిణాదిలో భారీ ఆగ్రహ జ్వాలలు ఎగిసిపడతాయి. దీనిపై వింధ్య పర్వతాలకు దక్షిణాన ఉన్న ప్రతీ దక్షిణ భారతీయుడు ఆగ్రహంతో రగిలిపోతున్నాడు. డీలిమిటేషన్ సవరణ బిల్లు విషయంలో బీజేపీ ముందుకే సాగితే తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుంది. బీజేపీ నిప్పుతో చెలగాటం ఆడుతోంది. ప్రతిపాదిత డీలిమిటేషన్ సవరణ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోకుంటే తీవ్ర పర్యవసానాలను ఎదుర్కొంటుంది. తమిళనాడు ప్రజల వాణిని వినిపించుకోకుంటే, బీజేపీ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుంది. నేను డీఎంకే అధ్యక్షుడి హోదాలో ఈ మాటలు చెప్పడం లేదు. ఆత్మగౌరవం కలిగిన తమిళుడిగా నా మనసులోని మాటలను వినిపిస్తున్నాను' అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చెప్పారు.

**మహిళా కోటా ముసుగులో డీలిమిటేషన్ బిల్లు**

'మళ్లీ లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు బాగా తగ్గిపోతాయి. రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్లను పెంచకూడదు. రాష్ట్రాల్లోని ప్రస్తుత లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల నిష్పత్తి ప్రాతిపదికనే డీలిమిటేషన్ జరగాలి. అన్ని రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలి. ఏప్రిల్ 16 నుంచి జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో బలవంతంగా రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో నియోజకవర్గాల పునర్విభజన సవరణ బిల్లు ఆమోదానికి కుట్ర జరుగుతోంది. ఇప్పుడు అత్యంత ప్రమాదకర అంశం నియోజకవర్గాల పునర్విభజనే. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్‌ను పూర్తి చేయాలని మోదీ సర్కారు భావిస్తోంది. ఈ ప్రతిపాదనను అన్ని విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఎందుకంటే అలా చేయడం సరికాదు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లోక్‌సభ సీట్లను 80 నుంచి 240కు పెంచాలని అనుకుంటున్నారు' అని డీఎంకే ఎంపీ దయానిధి మారన్ పేర్కొన్నారు.

**నల్ల చొక్కాలు ధరించి పార్లమెంటుకు**

'వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలోనే ఈ కీలకమైన సవరణ బిల్లుల ఆమోదానికి కసరత్తును కేంద్ర సర్కారు ఎందుకు మొదలుపెట్టింది ? ఈ వివాదాస్పద బిల్లులపై ఎన్నడూ అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చించనే లేదు. బలవంతంగా వాటిని ఆమోదించుకునేందుకు యత్నిస్తున్నారు. ఇలా చేయడం దేశానికి మంచిది కాదని సీఎం స్టాలిన్ అంటున్నారు. డీఎంకే ఎంపీలమంతా నల్ల చొక్కాలను ధరించి పార్లమెంటుకు వెళ్తాం. ప్రతిపాదిత బిల్లులకు వ్యతిరేకంగా ఓట్లు వేస్తాం. తమిళనాడు ప్రజలంతా ఇళ్లపై నల్లజెండాలు పెట్టి, ప్రధాని మోదీతో ఏకీభవించం అనే సందేశాన్ని ఇస్తారు. తమిళనాడు ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసే బీజేపీకి రాష్ట్ర ప్రజలు ఎన్నడూ ఓట్లు వేయరు' అని డీఎంకే ఎంపీ దయానిధి మారన్ చెప్పారు.

## మాతృమూర్తి పేరిట మొక్క నాటాలి

ప్రజలందరూ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలని కోరారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన కర్ణాటక, భారత్?ను సాకారం కోసం 9 పనులు చేయాలన్నారు. కర్ణాటక మాండ్య జిల్లాలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ, ఆదిచుంచనగిరి మఠంలో గురు భైరవైఖ్య మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, ఈ మేరకు 9 ప్రతిజ్ఞలు పాటించాలని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన మోదీ, మొదటి వాగ్దానంగా జల సంరక్షణను ప్రస్తావించారు. తర్వాత ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలని సూచించిన ప్రధాని, అందులో ఒకటి తమ మాతృమూర్తి పేరిట నాటాలని కోరారు. బహిరంగ, మతపరమైన ప్రాంతాల్లో పరిశుభ్రత, స్థానిక ఉత్పత్తుల కొనుగోలు, స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడం, చిరుధాన్యాలు తినడం, నూనె వాడకాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన భోజనం చేయడం వంటి ప్రతిజ్ఞలు చేయాలని సూచించారు. యోగా, శారీరక దారుఢ్యం, ప్రకృతికి సేవ చేయడం వంటి అంశాలను కూడా ప్రస్తావించారు.

"శ్రీ కాల భైరవ ఆలయాన్ని సందర్శించి పూజలు చేయడం, శ్రీ గురు భైరవైక్య ఆలయాన్ని ప్రారంభించడం నా మనసులో ఎప్పటికీ నిలిచిపోతాయి. మీ అందరి మధ్యకు వచ్చే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా హృదయం ప్రస్తుతం ఎన్నో భావోద్వేగాలతో నిండిపోయింది. వాటిని మాటల్లో వర్ణించడం కష్టం. భారతదేశం వేల సంవత్సరాలుగా వర్ధిల్లుతున్న ఒక సజీవ నాగరికత. ప్రపంచంలోని అతి తక్కువ దేశాలకు మాత్రమే ఇంత సుదీర్ఘ కాలం పాటు నిలిచి ఉండే సంప్రదాయాలు ఉన్నాయి. ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం సంప్రదాయ నిరంతరతకు ప్రతీక. దాదాపు 2,000 సంవత్సరాల చరిత్ర ఈ మఠానికి ఉంది. మన సమాజంలో కేవలం ఆధ్యాత్మిక మార్గదర్శకత్వానికే పరిమితం కాని మహనీయులు పుడుతూనే ఉన్నారు. వారు ప్రజల మధ్యే జీవించారు. వారు ప్రజల సుఖదుఃఖాలను అర్థం చేసుకున్నారు. ప్రజల కష్టాలను స్వయంగా అనుభవించి, సమాజాన్ని దుఃఖం, బాధలు ఇబ్బందుల నుంచి బయటపడేసే మార్గాన్ని చూపించారు. దివంగత బాలగంగాధరనాథ మహాస్వామి విద్య, వైద్య రంగాల్లో మార్పు కోసం ఎంతో కృషి చేశారు. కర్ణాటక ఫిలాసఫీ, టెక్నాలజీ రెండింటిలోనూ మెరుగ్గా ఉంటుందని నేను ఎప్పుడూ చెబుతూనే ఉంటాను."

**కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం**

అంతకుముందు కర్ణాటక మాండ్య జిల్లాలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆదిచుంచనగిరి మఠానికి వెళ్లి అక్కడ గురు భైరవైఖ్య మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిచుంచనగిరి మఠం 71వ పీఠాధిపతి బాలగంగాధరనాథ మహాస్వామి స్మృత్యర్థం ఈ ఆలయం నిర్మించారు. తర్వాత అక్కడ జరిగిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, సౌందర్య లహరి– శివ మహిమ స్తోత్రం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాని ఎఱ దేవెగౌడ, కేంద్ర మంత్రి కుమారస్వామి, శోభా కరంద్లాజే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొన్ని కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తున్నామని ప్రధాన మోదీ వెల్లడించారు. ప్రస్తుతం ఈ పథకం కింద 70 ఏళ్లు దాటిన వృద్ధులకు కూడా అవకాశం కల్పించామని వివరించారు.

## డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కోసం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రవర్గాలు తెలిపాయి. లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పినట్లు జాతీయ మీడియా పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదని కేంద్రవర్గాలు పేర్కొన్నాయి. 2011 జనాభా లెక్కలు ఇక్కడ నిర్ణయాత్మక అంశం కావని తెలిపాయి. అంటే దామాషా పరంగా చూస్తే ఎటువంటి మార్పూ ఉండదని, ప్రాతినిధ్యం తగ్గుతుందేమోనన్న దక్షిణాది ఆందోళనలను ఈ విధానం నివారిస్తుందని వివరించాయి. దక్షిణాది రాష్ట్రాలకు ఎటువంటి నష్టమూ వాటిల్లదని, ప్రతీ రాష్ట్రానికి కేటాయించిన సీట్ల సంఖ్య కూడా 50 శాతం పెరుగుతుందని స్పష్టం చేశాయి.

**అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం : నిర్మలా సీతారామన్**

మరోవైపు నియోజకవర్గాల పునర్విభజనను ప్రతిపక్ష కూటమి వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? స్పందించారు. డీలిమిటేషన్ కమిషన్ ప్రతి రాజకీయ పార్టీని సంప్రదిస్తుందని స్పష్టం చేశారు. బంగాల్?లోని పూర్బ బర్ధమాన్‌లో పర్యటించిన ఆమె, ఈ మేరకు ప్రముఖ వార్త సంస్థ ఏఎన్ఐతో మాట్లాడారు. డీలిమిటేషన్ విభజిస్తుందన్న బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నిర్మలా సీతారామన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆమె మహిళలకు రిజర్వేషన్లను ఆపి, బంగాల్ ప్రజల మనసుల్లో భయాన్ని నింపడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "లోక్‌సభలో సీట్లను 850కి పెంపు అనేది ఒక గరిష్ఠ పరిమితి. ప్రతి రాష్ట్రానికి ఒక డీలిమిటేషన్ కమిటీ ఉంటుంది. అది అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం తీసుకుంటుంది. మరి భయం ఎందుకు? మీకు ఎస్?ఐఆర్? అంటే భయమా? ఎన్నికల సంఘం, పార్లమెంట్ ఆమోదించిన ప్రతి చట్టం గురించి మీకు భయం. కానీ ఇక్కడ మీరేమీ చేయరు" అని నిర్మలా సీతారామన్ అన్నారు.

## అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



హిందువుల అత్యంత పవిత్ర యాత్రల్లో ఒకటైన అమర్‌నాథ్ యాత్ర 2026 కోసం నమోదు ప్రక్రియ బుధవారం నుంచి అధికారికంగా ప్రారంభమైంది. కశ్మీర్ హిమాలయాల్లో జరిగే ఆ యాత్ర 2026 జులై 3వ తేదీన ప్రారంభమై ఆగస్టు 28 వరకు కొనసాగునుంది. ప్రతి ఏడాది లాగానే ఈసారి కూడా లక్షలాది భక్తులు పాల్గొననున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సంవత్సరం యాత్రకు నమోదు ప్రక్రియ మరింత సులభతరం చేయడానికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధానాలను అందుబాటులో ఉంచారు. భక్తులు శ్రీ అమర్‌నాథ్ శ్రైన్ బోర్డ్ అధికార వెబ్‌సైట్ ద్వారా ఆన్?లైన్?లో నమోదు చేసుకోవచ్చు. అదే విధంగా దేశవ్యప్తంగా 550కి పైగా గుర్తింపు పొందిన బ్యాంక్? శాఖల్లో కూడా నమోదు సదుపాయం కల్పించారు. ఇందులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యెస్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఈసీఈసీ బ్యాంక్‌లు ఉన్నాయి.

**ముందస్తు నమోదు అవసరం**

యాత్రలో పాల్గొనే భక్తులు వీలైనంత త్వరగా నమోదు పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. ఎంపిక చేసిన యాత్ర వివరాలు తేదీకి ఏడు రోజుల ముందుగానే మూసివేస్తారని తెలిపారు. నమోదు పూర్తయిన భక్తులకు సిస్టమ్? ద్వారా యాత్రా పర్మిట్ పత్రం అందుతుందని అన్నారు. దానిలో తేదీ, ఎంచుకున్న మార్గం, ప్రవేశ సమయం వంటి వివారాలు స్పష్టంగా ఉంటాయి. అంతే కాకుండా ఈ సంవత్సరం భద్రతా చర్యలు కట్టుదిట్టంగా మార్చారని తెలిపారు. అందులో భాగంగా యాత్ర సమయంలో యాత్రికుల కదలికలను పర్యవేక్షించేందుకు వీలుగా ప్రతి వ్యక్తికి ఆర్ఎఫ్ఐడీ(రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) కార్డులు జారీ చేస్తారని చెప్పారు. యాత్రను సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు వీలుగా యాత్రికలు వైద్య పరీక్ష చేయించుకుని, తప్పనిసరి వైద్య ఫారాలను సమర్పించాలని కూడా పరిపాలన యంత్రాంగం ఆదేశించింది. అమర్‌నాథ్ యాత్ర భారతదేశంలోని అత్యంత ముఖ్యమైన మతపరమైన యాత్రలలో ఒకటి. ఇక్కడ లక్షలాది మంది భక్తులు సహజంగా ఏర్పడిన మంచు శివలింగాన్ని దర్శించుకోవడానికి కష్టతరమైన పర్వత మార్గాల గుండా ప్రయాణిస్తారు. ఈ ఏడాది యాత్ర జూలై 3 నుంచి ప్రారంభమై, మొత్తం 57 రోజుల పాటు కొనసాగనుంది. అంటే ఆగస్టు 28న రక్షా బంధన్ సందర్భంగా ముగియనుంది.

అమర్‌నాథ్ యాత్రకు ఎలా నమోదు చేసుకోవాలి

యాత్రకు వెళ్లాలని అనుకునేవారందరికీ అధికారులు రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేశారు. భక్తులు రెండు అధికారిక పద్ధతుల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు :

శ్రీ అమరనాథ్‌జీ ష్రైన్ బోర్డ్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ నమోదు

దేశవ్యాప్తంగా నిర్దేశిత బ్యాంకు శాఖలలో ఆఫ్‌లైన్ నమోదు

చెల్లుబాటు అయ్యే ప్రయాణ అనుమతిని పొందే ముందు దరఖాస్తుదారులు వ్యక్తిగత వివరాలు, పత్రాలు సమర్పించి, ధ్రువీకరణను పూర్తి చేయాలి. ఈ అనుమతి లేకుండా, పుణ్యక్షేత్ర మార్గంలోకి ప్రవేశం అనుమతి లేదు.

# గుట్టుగా రీఫిల్లింగ్ దందా!

-మొదటిపేజీ తరువాయి

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో పౌర సరఫరాల శాఖ అధికారులు ఈ అక్రమ దందాపై దృష్టిసారించారు. అందులో భాగంగానే ఓ వ్యక్తిని పట్టుకున్నారు. ఆయన వద్ద ఏకంగా 80 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

ఎలా చేస్తారంటే? : తమ గ్యాస్? సిలిండర్లను పొదుపుగా వినియోగించే వారిని ముందు గుర్తిస్తారు. ఆ తర్వాత వ్యక్తుల పేర్ల మీద అదనపు సిలిండర్లను బుక్? చేసి ఆ తరలిస్తున్నారు. చిన్న టిఫిన్ సెంటర్లు మొదలు పెడితే పెద్ద హోటళ్ల వరకు వీటినే వాడుతున్నారు. ఇంతకముందు చిరువ్యాపారాల వద్ద ఇవన్నీ కనిపించేవి. కానీ ఇప్పుడు పెద్ద హోటళ్లలోనూ ప్రత్యక్షమవుతున్నాయి. వాణిజ్య సిలిండర్ల ధరలు పెరగడం, సరఫరా తగ్గడంతో అక్రమ దందా సాఫీగా కొనసాగుతోంది.

అచ్చంపేటలో ఒకేరోజు 10 హోటళ్లలో 45 డొమెస్టిక్? సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

మహబూబ్‌నగర్‌లో దాదాపు 50 కి పైగా హోటళ్లలో 150 వరకు డొమెస్టిక్ సిలిండర్లు దొరికాయి.

నారాయణపేటలో మూడు రోజుల్లో 35 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

వనపర్తి జిల్లాలో 6ఏ కేసులు 48తో పాటు నాలుగు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

జోగులాంబ జిల్లాలో రాయితీ గ్యాస్ వినియోగిస్తున్న నలుగురిపై క్రిమినల్? కేసులు కట్టారు.



### పశ్చిమాసియాలో దాడులు తగ్గడంతో

పశ్చిమాసియా యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడిందనే నేపథ్యంలో వినియోగదారులు పెద్ద సంఖ్యలో బారులుదీరారు. మార్చి మొదటి వారంలో అధికారులు ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహించి గ్యాస్ సరఫరాలను దుర్వినియోగం చేస్తున్న వారిని పట్టుకున్నారు. ఇటీవల తనిఖీలు సంఖ్య తగ్గినప్పటికీ అక్రమ వ్యాపారం నిరాటంకంగా కొనసాగుతోంది. గృహావసరాల సిలిండర్లను వాణిజ్యానికి వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించినట్లైతే వారిపై తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

### చర్చలు విఫలం కావడంతో కొత్త సమస్య

తాజాగా ఇరాన్ - అమెరికా మధ్య చర్చలు విఫలం కావడంతో గ్యాస్, పెట్రోల్ సమస్యలు మరింత పెరుగుతాయని ప్రజలు భయపడుతున్నారు. ఇదే అదునుగా గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్ల డెలివరీని ఆలస్యం చేస్తున్నారు. ఫిల్లింగ్ కేంద్రాల నుంచి సిలండర్లు మామూలుగానే సరఫరా అవుతున్నా మధ్యలో వీరు వినియోగదారులకు ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారు. దీనిపై పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్ బృందాలు మరింత దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. తరచుగా దాడులు చేయడంతో పాటు అక్రమాలకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### ఈ-కేవైసీ విషయంలో జాగ్రత్త

మరోవైపు గ్యాస్ బుకింగ్ సమయంలో ఈ కేవైసీ గురించి అడిగితే తొందరపడొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇటీవల సైబర్ నేరగాళ్లు గ్యాస్? కోసం బుక్? చేసుకున్నా తర్వాత తిరిగి వాళ్లకు కాల్? చేసి ఇంకా కేవైసీ పూర్తి కాలేదని చెప్పి వాళ్లతో ఓటీపీ వివరాలు తెలుసుకొని మోసాలు చేస్తున్నారు. అలాగే ఏపీకే ఫైల్స్? వాట్సప్? ద్వారా పంపిస్తూ వాటిని తెరిచి వివరాలు నమోదు చేయాలని సూచిస్తూ మోసం చేస్తున్నారు. ఇలా ఎవరైనా ఫోన్ చేస్తే గ్యాస్ ఏజెన్సీ దగ్గరకు వెళ్లడమే మంచిది. మీ మొబైల్?కు పంపే లింక్?లను తెరవద్దని అధికారులు సూచిస్తున్నారు.

# జనసేనలోకి తోట చంద్రశేఖర్

**హైదరాబాద్ :** రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో భేటీ అయ్యారు. దీంతో తోట చంద్రశేఖర్ మళ్లీ జనసేన పార్టీలో చేరబోతున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. తోట చంద్రశేఖర్ 2019 ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ తరపున పోటీచేసి ఓటమిపాలయ్యారు. అనంతరం చంద్రశేఖర్ బీఆర్‌ఎస్‌లో చేరి ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే.ఏపీ రాజకీయాల్లో మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్ ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. అనూహ్యంగా చంద్రశేఖర్ జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాశంగా మారింది. తోట చంద్రశేఖర్ మంగళగిరిలోని జనసేన పార్టీ ఆఫీసులో పవన్ కళ్యాణ్‌తో సమావేశం అయ్యారు. కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న ఆయన.. ఉన్నట్టుండి పవన్ కళ్యాణ్‌ను కలడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.. తోట మళ్లీ జనసేన పార్టీలో చేరబోతున్నారనే ప్రచారం మొదలైంది.తోట చంద్రశేఖర్ మహారాష్ట్ర కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. 2008లో ఆయన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఆదిత్య హైజింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కొనసాగారు. అనంతరం రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.. 2009 ఎన్నికల సమయం లో ప్రజారాజ్యం పార్టీ స్థాపనలో కీలకపాత్ర పోషించారు. జనసేన పార్టీలో కూడా కీలకంగా వ్యవహరించారు. చంద్రశేఖర్ మెగా బ్రదర్స్‌కు అత్యంత సన్నిహితుడిగా కొనసాగారు. కానీ ఆ తర్వాత వైఎస్సార్‌సీపీలో చేరిన చంద్రశేఖర్ 2014 ఎన్నికల్లో ఏలూరు ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. చంద్రశేఖర్ మళ్లీ జనసేన పార్టీలో చేరగా.. పవన్ కళ్యాణ్ ఆయనకు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించారు. 2019 ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి జనసేన తరపున ఎమ్మెల్యేగా పోటీచేసిన తోట ఓడిపోయారు. తోట చంద్రశేఖర్ మూడేళ్ల క్రితం బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ బాధ్యతలు అప్పగించారు. తద్వారా ఏపీలో కీలకంగా మారిన కాపులను తమవైపు తిప్పుకోవచ్చని కేసీఆర్ భావించారు. కానీ 2023 చివర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓడిపోయింది. ఆ తర్వాత నుంచి చంద్రశేఖర్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు మళ్లీ ఆయన పవన్ కళ్యాణ్‌ను కలవడతంతో జనసేన పార్టీలోకి వస్తారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి.అయితే తోట చంద్రశేఖర్ పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారా.. రాజకీయ కారణాలు ఉన్నాయా అనేది క్లారిటీ లేదు. చాలాకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న చంద్రశేఖర్ పవన్ కళ్యాణ్‌ను వెళ్లి జనసేన పార్టీ కార్యాలయంలో కలవడంతో, ఆయన జనసేన పార్టీలోకి రీ ఎంట్రీ ఇస్తారనే చర్చ మొదలైంది. ఈ రాజకీయ ఊహాగానాలపై తోట చంద్రశేఖర్ స్పందించాల్సి ఉంది.చంద్రశేఖర్ పవన్ కళ్యాణ్‌ను కలవడం పట్ల జనసేన సానుభూతి పరులు స్పందిస్తున్నారు. 2024 ఎన్నికలకు ముందు చంద్రశేఖర్ పార్టీని వీడకుండా ఉండుంటే.. గుంటూరు జిల్లాలో ముఖ్య నాయకుడిగా, లోక్ సభ ఎంపీగా అయ్యుండేవారని చెబుతున్నారు. ఆయన తిరిగి పార్టీలోకి వస్తే మంచిదేనని, ఒకవేళ ఇది మర్యాదపూర్వక కలయిక అయినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని అంటున్నారు. తోట చంద్రశేఖర్‌కు చెందిన టీవీ ఛానెల్ వైసీపీకి అనుకూలంగా మారుతుందనే భావన కలుగుతోందని.. ఇలాంటి టైంలో ఆయన పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారా లేదా వ్యూహాత్మకంగా కలిశారా అనేది తెలియాల్సి ఉందని జనసేన లీగల్ వ్యవహారాలు చూసే శాంతి ప్రసాద్ సింగలూరి కామెంట్ చేశారు.



# వివాదాల మంగ్లీ



**హైదరాబాద్ :** కొంతమందికి ఫేమ్ వచ్చిన తర్వాత దానిని కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. మరికొందరేమో అడ్డగోలుగా అడుగులు వేసి పరువు తీసుకుంటారు. ఈ జాబితాలో సింగర్ మంగ్లీ ముందు వరుసలో ఉన్నట్టు కనిపిస్తోంది. ఇటీవల కాలంలో ఆమె పేరు మార్మోగినట్టు మరో సెలబ్రిటీ పేరు మారుమోగలేదంటే ఆమె ఎన్ని వివాదాలలో చిక్కుకుందో అర్థం చేసుకోవచ్చు.ఆ మధ్య తన పుట్టినరోజు పార్టీ జరిగినప్పుడు మాదక ద్రవ్యాలు తీసుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఎస్‌ఓటి పోలీసులు దాడులు కూడా చేశారు. కొన్ని శాంపిల్స్ సేకరించారు. ఆ తర్వాత మంగ్లీ ఒక సెల్ఫీ వీడియో విడుదల చేసింది. అందులో చెప్పడం జరిగింది.. తీసుకోవడం జరిగింది అనే మాటలు తప్ప.. అధికారికంగా మంగ్లీ క్లారిటీ ఇవ్వలేదు. ఇచ్చిన స్క్రిప్ట్ పాఠం లాగా చదివింది అంతే. ఈ కేసు ఇప్పటికీ విచారణలో ఉంది.దీనికంటే ముందు బావిలోనే బల్లి పలికే అనే పాట వివాదంలో చిక్కుకుంది. ఓ భాషలో పాపులర్ అయిన పాటను మక్కికి మక్కి దించారని.. చివరికి ట్యూన్స్ కూడా అవే వాడారని ఆరోపణలు వినిపించాయి. దీనిపై మంగ్లీ స్పందించలేదు. సోషల్ మీడియాలో ఇప్పటికి ఈ పాట గురించి చర్చ జరుగుతూనే ఉంది..ఇటీవల కాలంలో బాలీవుడ్ లో ఓ సినిమా పాట పాడిన మంగ్లీ.. తీవ్రమైన వివాదంలో చిక్కుకుంది. ఆ పాటను ఆ చిత్రం నుంచి తొలగించారు. మంగ్లీ క్షమాపణలు కూడా చెప్పింది. ఇప్పటికీ ఈ పాట సంబంధించిన కేసు జాతీయ మహిళా కమిషన్ విచారణ పరిధిలో ఉంది.ఇవన్నీ జరిగిన తర్వాత మంగ్లీ కొద్దిరోజులుగా నిశ్శబ్దంగా ఉంది. ఇప్పుడు ఆమె పేరు మళ్లీ మీడియాలో వినిపిస్తోంది. పైగా మంగ్లీ, ఆమె సోదరుడు శివ దర్శకుడు వేణు ఊడుగుల మీద పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. మైక్రో ఫైనాన్స్ పేరుతో.. అధిక వడ్డీ.. లాభాలు ఇస్తామని మంగ్లీ, శివ, వేణు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారట. ఈ నేపథ్యంలో డబ్బులు ఇచ్చినవారు తిరిగి ఇవ్వాలని కోరితే దౌర్జన్యానికి దిగుతున్నారట. అంతేకాదు ఓ న్యాయవాదిని కారుతో గుద్ది చంపుతామని బెదిరిస్తున్నారట. దీంతో అతడు వాళ్ళ బెదిరింపులు తట్టుకోలేక పోలీసులను ఆశ్రయించాడు. పంజా గుట్ట పోలీసులు మంగ్లీ, ఆమె సోదరుడు, దర్శకుడు వేణు మీద కేసులు నమోదు చేశారు.ఇక అప్పట్లో శ్రీకాళహస్తి గుడిలో మంగ్లీ తన ప్రైవేట్ పాట కోసం షూట్ నిర్వహించింది. దీనిపై రకరకాలుగా విమర్శలు వినిపించాయి. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంగ్లీ ఓ నామినేటెడ్ పదవిలో ఉంది. అప్పట్లో వైసిపి అధికారంలో ఉంది కాబట్టి శ్రీకాళహస్తిలో ఆమెకు పాట షూట్ చేసుకునే అవకాశం వచ్చిందని విమర్శలు వినిపించాయి. ఇలా చెప్పుకుంటూ పోతే మంగ్లీ మీద ఎన్నో ఆరోపణలు.. ఎన్నో విమర్శలు. సెలబ్రిటీ అయిన తర్వాత వాళ్ళు ఏమైనా మానవాతీతులా.. ఈ ప్రశ్నకు మంగ్లీ కచ్చితంగా సమాధానం చెప్పాలి

## నిప్పుల వర్షం కురిపిస్తున్న భానుడు

-మొదటిపేజీ తరువాయి

పలు జిల్లాల్లో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మధ్యాహ్నం సమయంలో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని అధికారులు సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా చల్లని నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు లాంటివి మధ్యమధ్యలో తీసుకోవాలన్నారు. ఎండ నేరుగా తగలకుండా టోపీ లేదా గొడుగు ఉపయోగించడం మంచిదని సూచించారు.

### పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ

ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్‌తో పాటు ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రేపు ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్?తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్?గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎల్లుండి ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్?తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.

### ఆ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం

ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రేపు ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

### వేసవికాలంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి : -

ఎండలో తప్పనిసరిగా బయటికి వెళ్లాలంటే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు ధరించండి.

తెల్లని నూలు వస్త్రాలు ధరించడం ఉత్తమం.

కూల్? డ్రింక్స్?, మత్తు పానీయాల జోలికి వెళ్లకూడదు.

నీరు, ఇతర ద్రవ పదార్థాలు ఎక్కువ తీసుకోవాలి.

వడదెబ్బ సోకిన వారికి 15 నిమిషాలకు ఒకసారి కోల్డ్? స్పాంజింగ్? చేయాలి. చికిత్స చేయించాలి.

## మారనున్న రాజకీయ ముఖచిత్రం

-మొదటిపేజీ తరువాయి

జనాభాతో రాష్ట్రంలో మొదటిస్థానంలో ఉండగా, దేశం వ్యాప్తంగా పరిశీలిస్తే 17వ ర్యాంకులో నిలిచింది. ఈ జిల్లా ప్రస్తుతం మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి, సికింద్రాబాద్? లోక్?సభ నియోజకవర్గాలు పరిధిలో విస్తరించి ఉంది. వీటి పరిధులన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. వాటి స్థానంలో కొత్త లోక్?సభ నియోజకవర్గాలు రానున్నాయి. ఏ ప్రాంతం దేని పరిధిలోకి వస్తుంది అనే విషయం పునర్విభజన తర్వాతే తేలుస్తుంది.

### దేశంలోనే అగ్రస్థానం

ప్రస్తుతమున్న హైదరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, భువనగిరి నియోజకవర్గాల పరిధిలో జనాభా అధికంగా ఉన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వీటిని విభజించి కొత్తగా 3 లేదా 4 ఏర్పాటుచేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం 2024 ఎన్నికల సమయంలో 37.79 లక్షల మంది ఓటర్లను కలిగి ఉంది. ఇది దేశంలోనే అగ్రస్థానంలో ఉండటం గమనార్హం. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలు వేరుచేసి కొత్తగా మరో రెండు స్థానాలు రానున్నాయి. ఉమ్మడి మెదక్‌లో ప్రస్తుతం జహీరాబాద్, మెదక్ ఉండగా కొత్తగా మరొక స్థానం ఏర్పాటు కానుంది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌ను విభజించి అదనంగా మరొక స్థానం రానుంది. వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలను విభవించి ఒకటి లేదా రెండు ఏర్పటు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

### మహిళలకు తొమ్మిది ఇవ్వాల్సిందే

ప్రస్తుతం మన రాష్ట్రం నుంచి లోక్‌సభలో ఇద్దరు మహిళా ఎంపీలు డీకే అరుణ, కడియం కావ్య మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఈ సంఖ్య ఏకంగా 9 గా ఉండనుంది. వీరంతా తెలంగాణ తరఫున లోక్?సభలో అడుగుపెట్టనున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం పరిశీలిస్తే నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. 2029 లోక్‌సభ ఎన్నికల నిర్వహించే సమయానికి 2026-27 జనాభా లెక్కలు అందుబాటులోకి రానున్నాయి.

### మహిళా నేతలకు రాజకీయంగా ప్రాధాన్యం

నూతన జనగణన ఆధారంగానే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మహిళలకు సీట్లను రిజర్వు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనిప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి మహిళా ఎంపీలు లోక్‌సభకు వెళ్లే సూచనలున్నాయి. రాష్ట్రం యూనిట్?గా తీసుకుని మహిళలకు లోక్‌సభ నియోజకవర్గాలను రిజర్వు చేయనున్నారని అధికారవర్గాలు అంటున్నాయి. సాధారణంగా పార్లమెంట్? ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మహిళలకు పెద్దగా టికెట్లు ఇవ్వడం లేదు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముగ్గురికి, బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ఒక్కక్కరికి మాత్రమే సీటును కేటాయించాయి. 2029 ఎన్నికల్లో కచ్చితంగా ప్రతి పార్టీ వారికి 9 టికెట్లు ఇవ్వాల్సిందే. ఈ నేపథ్యంలో ఇప్పటి నుంచే మహిళా నేతలకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని సీనియర్ నేతలు చెబుతున్నారు. 2024 ఎన్నికల్లో అన్ని లోక్?సభ స్థానాలకు కలిపి 12,459 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా వారిలో 8,360 మంది చివరికి బరిలో నిలిచారు. వీరిలో మహిళలు 800 (9.6%) మంది మాత్రమే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతానికి వారి వాటా పెరగనుంది. దేశవ్యాప్తంగా 47.63 కోట్ల మంది మహిళా ఓటర్లున్నారు.

## కుప్పలు, తెప్పలుగా అప్పులు చేస్తున్న రేవంత్‌ను నిలదీయాలి



-మొదటిపేజీ తరువాయి

ఇచ్చిన హామీలు ఇంకా నేరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ హామీలతో గ్రామాల్లో అమాయక ప్రజలు నమ్మి మోసపోయారని, తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మలేదని, ఒక్క సీటు కూడా కాంగ్రెస్ గెలవలేకపోయిందని పేర్కొన్నారు.

### హైదరాబాద్‌లో దొంగలే సంతోషంగా ఉన్నారు..

ఆడపిల్ల పుడితే రూ.13వేలు, మగ పిల్లవాడు పుడితే రూ.12వేలు ఇచ్చి తల్లి బిడ్డను ఇంటి దగ్గర దించి వచ్చేలా అనాడు కేసీఆర్ సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. రేవంత్ పాలనలో అనేక కార్యక్రమాలు రద్దయ్యాయని వివరించారు. హైదరాబాద్ లో ఎవరైనా సంతోషంగా ఉన్నారంటే ఇద్దరే ఇద్దరు సంతోషంగా ఉన్నారు. ఒక్కరు దొంగలు, మరొక్కరు దోమలు. హైదరాబాద్‌లో ఎక్కడబడితే అక్కడ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మరోపక్క ముఖ్యమంత్రి భూములు కబ్జాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఉప్పల్ ఫ్లై ఓవర్ భూమి పుట్టినప్పటి నుంచి నడుస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్ట్ 8 ఏండ్లు అయింది. ఎక్కడ పని అక్కడే ఉందని ఆరోపించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మూడుకు మూడు క్లిన్ స్వీప్ చేశారని, మరోసారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బీఆర్‌ఎస్ గెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే మళ్లీ బుల్డోజర్ వస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్‌ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, క్యామ మల్లేష్, జక్కా వెంకట్ రెడ్డి , బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## హైబ్రీడ్ మోడల్ సాధ్యమా...

లోక్‌సభ సీట్ల సంఖ్యను భారీగా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 850కి పెంచాలని ప్రతిపాదిస్తూ కేంద్రం గురువారం నాడు బిల్లులను ప్రవేశపెట్టనుంది. ఇందులో భాగంగా రాష్ట్రాల నుండి 815 సీట్లు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 35 సీట్లు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. రెండు వారాలుగా ఈ విషయంపై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు సాగుతుండగా, ఎంపీలకు ఈ ముసాయిదా చట్టం ప్రతులను పంపిణీ చేయడంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందడుగు పడింది. రాజ్యాంగంలోని అధికరణ 82 ప్రకారం, ప్రతి జనాభా గణన తర్వాత రాష్ట్రాలకు కేటాయించే లోక్‌సభ సీట్లను జనాభా మార్పులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల విభజన 1971 జనాభా గణన ఆధారంగా జరిగింది. 2001లో చేసిన 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం, 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన వరకు నియోజకవర్గాల సరిహద్దుల మార్పుపై నిషేధం ఉంది. అయితే, తాజా బిల్లులో ఈ నిబంధనను సవరించి, 2011 జనాభా గణన ఆధారంగానే ఈ పునర్విభజన ప్రక్రియను చేపట్టాలని కేంద్రం భావిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలుతో ఈ డిలిమిటేషన్ ప్రక్రియ ముడిపడి ఉండటం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% సీట్లు కేటాయించాల్సి ఉంది. అయితే ఇది జనాభా గణన మరియు డిలిమిటేషన్ తర్వాతే సాధ్యమని ప్రభుత్వం గతంలో పేర్కొంది. తాజా ప్రతిపాదనల ప్రకారం సీట్ల సంఖ్యను 850కి పెంచితే, అందులో సుమారు 270 సీట్లు మహిళలకు రిజర్వ్ అవుతాయి. లోక్‌సభ స్థానాలను దాదాపు 50 శాతం పెంచాలన్న ప్రతిపాదనపై కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ.. ఈ ప్రక్రియ కేవలం అంకగణితంలా కాకుండా రాజకీయంగా అందరికీ సమన్యాయం చేసేలా ఉండాలని కోరింది. ముఖ్యంగా జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలు, కేవలం జనాభా తక్కువగా ఉందన్న కారణంతో పార్లమెంట్‌లో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోకూడదని సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్నందున, సీట్ల పెంపు వల్ల వారికి అదనపు లబ్ధి చేకూరితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కినట్లు అవుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పొడిగించిన ప్రభుత్వం, ఈ మూడు రోజుల ప్రత్యేక వ్యవధిలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి లాంటి నేతలు ప్రతిపాదిస్తున్న హైబ్రీడ్ మోడల్, రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తి మారకుండా సీట్లు పెంచే వ్యూహాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందో లేదో వేచి చూడాలి. ఏది ఏమైనా, దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చేసే ఈ డిలిమిటేషన్ ప్రక్రియపై ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ స్థానాలను పెంచే ప్రక్రియను వేగవంతం చేస్తున్న తరుణంలో, స్టాలిన్ దీనిపై తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన తాజా వీడియో సందేశంలో కేంద్ర ప్రభుత్వానికి తుది హెచ్చరించారు. కేవలం జనాభా ప్రాతిపదికన డిలిమిటేషన్ చేపడితే, దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది కేవలం బెదిరింపు కాదు.. తమిళనాడు ఎన్నడూ చూడని రీతిలో ఒక మహా ఉద్యమాన్ని చూస్తారు. ప్రతి కుటుంబం వీధిలోకి వస్తుంది, రాష్ట్రం మొత్తం స్తంభిస్తుంది అని ఆయన ఘాటుగా హెచ్చరించారు. 1950, 60లలో హిందీ వ్యతిరేక ఉద్యమాల సమయంలో డీఎంకే చూపిన ఉధృతిని మరోసారి దేశం చూస్తుందని ఆయన సంకేతాలిచ్చారు. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి జనాభాను నియంత్రించాయని, ఇప్పుడు జనాభా తక్కువగా ఉందని పార్లమెంట్‌లో సీట్లు తగ్గించడం అంటే అభివృద్ధి చెందిన రాష్ట్రాలను శిక్షించడమేనని స్టాలిన్ వాదిస్తున్నారు. జనాభా పెంచుకున్న రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇచ్చి, నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఇది సమాఖ్య స్ఫూర్తిపై దాడి అని, దక్షిణాదిని రాజకీయంగా బలహీనపరిచే కుట్రని స్టాలిన్ అంటున్నారు. ఇండియా కూటమిలో కీలక సభ్యుడైన స్టాలిన్, ఈ విషయంలో కూటమి యొక్క గొంతుకగా మారారు. డిలిమిటేషన్ అనేది కేవలం అంకెల గారడీ కాకూడదని, అది రాజకీయ సమానత్వం కల్పించేలా ఉండాలని కూటమి డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రీడ్ మోడల్ జనాభాతో పాటు జిఎస్‌డిపిని పరిగణనలోకి తీసుకోవడం పై కూటమిలో చర్చ జరుగుతోంది. రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు వెళ్తే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని కూటమి స్పష్టం చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలంటే డిలిమిటేషన్ తప్పనిసరి అని కేంద్రం చెప్పడాన్ని స్టాలిన్ తప్పుబడుతున్నారు. మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ ఆ పేరుతో దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటాను తగ్గించే ప్రయత్నాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు. మహిళా కోటాను నియోజకవర్గాల పెంపుతో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన, స్టాలిన్ హెచ్చరికలతో ఈ డిలిమిటేషన్ అంశం కేవలం తమిళనాడుకు పరిమితం కాకుండా మొత్తం దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి సమస్యగా మారుతోంది. ఇప్పటికే కేరళ, కర్ణాటక నేతలతో స్టాలిన్ సంప్రదింపులు జరుపుతున్నారు. కేంద్రం ఏకపక్షంగా ముందడుగు వేస్తే, ఉత్తరాది వర్సెస్ దక్షిణాది అనే భావన దేశ సమగ్రతకు భంగం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


# చరమాంకంలో తెలుగు నాటక రంగం



19వ శతాబ్దంలో అనువాద నాటకాలకు అధిక ప్రాధాన్యమున్న సమయంలో ప్రదర్శనలను దృష్టితో ఉంచుకొని కందుకూరి వ్యవహార ధర్మబోధిని అనే నాటకం రాసి, షేక్స్పియర్ రాసిన కామెడీ ఆఫ్ ఎర్రర్స్ అనే అంగ్ల నాటకాన్ని చమత్కార రత్నావళి పేరుతో 1880లో అనువదించి తన విద్యార్థుల చేత ప్రదర్శిపం చేశారు. తెలుగు నాటకరంగంలో తొలి నాటక సమాజాన్ని కూడా వీరేశలింగమే స్థాపించారు. ఆధునిక తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని 2007లో తెలుగు నాటకరంగ దినోత్సవంగా నిర్ణయించడం జరిగింది. నాటకం అనేది ఒక శ్రవణ సహిత దృశ్యరూపకం. జానపద కళలు విలసిల్లుతున్న రోజులలో, రాజుల పరిపాలనా కాలంలో ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. రంగస్థలం వినోద ప్రదేశమే కాదు; వివిధ సంస్కృతుల్నీ. జాతుల్నీ, మనుషుల్నీ ఒకటిగా కలిపే ప్రక్రియ. నాటకం సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను చిందు భాగవతము యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట అనీ పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువ ప్రచారంలోకి తెచ్చినవారు కూచిపూడి భాగవతులు. తెలుగు నాటకరంగ చరిత్ర, తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ్య తన భారత అవతారికలో రసాన్విత కావ్యనాటకముల్ పెక్కుజూచితి అనడాన్ని బట్టి, నన్నయ కాలానికి నాటక ప్రదర్శనలుండేవని అర్థం చేసు కోవచ్చు. తెలుగు దేశంలో ఆధునిక నాటక రచన ప్రదర్శనలకు దారితీసిన వారు పాఠశాలల్లో, కళాశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులు, ప్రధానంగా పండితులైన కోరాడ రామచంద్రశాస్త్రి, కొక్కొండ వెంకటరత్నం పంతులు, పరవస్తు వెంకట రంగాచార్యులు, వావిలాల వాసుదేవశాస్త్రి తదితరులు ఆధునిక తెలుగు నాటక రచనా ప్రారంభ విషయాన ప్రథములు. కందుకూరి వీరేశలింగం, కొండుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమ కవి, వడ్డాది సుబ్బారాయుడు ఆధునిక తెలుగు నాటక ప్రదర్శనారంభ విషయంలో ప్రథములు. ఆధునిక నాటక రచన 1860 ప్రాంతాల్లో ఆరంభంకాగా నాటక ప్రదర్శన మాత్రం 1880 లో ప్రారంభమయ్యింది. ఆధునిక కాలంలో వెలువడిన తొలి తెలుగు నాటకం1860 ప్రాంతాల్లో కోరాడ రామచంద్ర శాస్త్రిచే సంస్కృతంలో నుంచి నాటక లక్షణాలను అనుసరించి తెలుగులో వెలువడిన స్వతంత్ర రచన"మంజరీ మధుకరీయము". 'ఆంధ్రా జాన్సన్ 'గా సుప్రసిద్ధులైన కొక్కొండ వెంకటరత్నం పంతులు 1871లో వారణాశి ధర్మసూరి సంస్కృతంలో రచించిన "నరకాసుర విజయము" అనే వ్యాయోగమును ఆంధ్రీకరించాడు. పరవస్తు వెంకట రంగాచార్యులు 1872 ప్రాంతాల్లో కాళిదాసు రచించిన "అభిజ్ఞాన శాకుంతలము"ను ఆంధ్రీకరించడం జరిగింది. వావిలాల వాసుదేవశాస్త్రి ఆంగ్ల నాటక ఆంధ్రీకరణ ద్వారా జూలియస్ సీజర్ నాటకాన్ని "సీజరు చరిత్రము" అను పేరుతో 1874 లో ఆసాంతం తేటగీతిలో రాశాడు. ఆధునిక నాటక రచనకు ఆద్యులు వారైతే, ఆధునిక నాటక ప్రదర్శన ఆరంభ దశకు కందుకూరి వీరేశలింగం పంతులు, కొండుభొట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమకవి, వడ్డాది సుబ్బారాయుడు రూపకర్తలు. వీరేశలింగం సంభాషణ రూపాన "బ్రాహ్మ వివాహము" అను ప్రహసనమును తన "హాస్య సంజీవని" అను పత్రికలో రచించగా, అనంతరం "వ్యవహార ధర్మబోధిని" వ్యావహారిక భాషలో రచించి, ప్రదర్శన భాగ్యం కలిగించిన తొలి తెలుగు నాటకమిది. 1880 లో వీరేశలింగం నాటక సమాజాన్ని స్థాపించి "రత్నావళి", "చమత్కార రత్నావళి" అను రెండు నాటకాలను ప్రదర్శించాడు. తెలుగునాట తొలి నాటక సమాజాన్ని స్థాపించిన ఘనత వీరేశలింగందే. ఆయన స్వతంత్ర రచన అయిన "వ్యవహార ధర్మబోధిని", సంస్కృత నాటక అనువాదమైన "రత్నావళి", ఆంగ్ల నాటక అనుసరణ అయిన "చమత్కార రత్నావళి" ప్రదర్శన భాగ్యం పొందిన తొలి తెలుగు నాటకాలు. ఇది 1880 లో జరిగింది. అందుచేత 1980 వ సంవత్సరం తెలుగు నాటకరంగ శతజయంతి సంవత్సరం అయింది. తెలుగు నాటకాలలో పద్య పఠనమును (ఈనాడు వలె గానం కాదు) ప్రవేశపెట్టినది వడ్డాది సుబ్బారాయుడు. వీరి నాటకాలలో ప్రసిద్ధమై, "వేణీ సంహారము". తెలుగులో గద్య, పద్యాత్మకం కాగా, పద్యాలని రంగస్థలం మీద పఠించేవారు. 1884–86 మధ్య నాదెళ్ళ పురుషోత్తమ కవి 32 హిందూస్తానీ నాటకాలు రచించాడు. వీటిని 15 ఏళ్ళపాటు అనేక పట్టణాలలో విజయ వంతంగా ప్రదర్శించారు. పాత్రోచిత భాష, అనుప్రాసయుక్తము ప్రాబంధికము అయిన శైలి ఆయన పాటించిన అంశాలు. పాటలు (టపాలు) పాడుట ఇతడు ప్రవేశపెట్టిన క్రొత్త అంశము. ఈ మూడు అంశాలు కాలక్రమంలో తెలుగు నాటక రంగం మీద ప్రాధాన్యం వహించాయి. ధర్మవరం రామకృష్ణమాచార్యులు వారు తన తొలి తెలుగు నాటకమైన "చిత్రనళీయం"ను బళ్ళారిలో 1887 జనవరి 29న విజయవంతంగా ప్రదర్శించారు. రామకృష్ణమాచార్యులవారు 30 నాటకాలు రచించారు. అన్నీ స్వతంత్ర రచనలే. తన నాటకాలలో పాటలు ప్రవేశ పెట్టారు. పద్యాలను రాగయుక్తంగా పాడడం కూడా ప్రవేశ పెట్టారు. అయన "సారంగధర" తెలుగులోని తొలి స్వతంత్ర విషాద రూపకం. ప్రాచ్య-పాశ్చాత్య సిద్ధాంతాలను సమన్వయించడంలో ప్రథములైనందునే "ఆంధ్ర నాటక పితామహ" అని బిరుదునిచ్చి సత్కరించారు. చిలకమర్తి లక్ష్మీనరసింహం 1989లో నాటక రచన ఆరంభం చేయగా, అయన నాటకాలలో "గయోపాఖ్యానం" సుప్రసిద్ధమైనది. 1891లో " వెంకట రాయశాస్త్రి రచించిన "ప్రతాపరుద్రీయం" బహుళ ఖ్యాతినొందింది. 1887లో ప్రకటితమైన గురజాడ అప్పారావుగారి "కన్యాశుల్కం" వ్యావహారిక భాషలో రచించబడ్డ అత్యుత్తమైన నాటకం. 1892 ఆగస్టులో విజయనగరంలోని జగన్నాథ విలాసినీ నాటక సమాజం వారు దీనిని ప్రథమంగా విజయవంతంగా ప్రదర్శించారు. వ్యావహారిక భాషలో ఓ కొత్త మలుపు తెచ్చిన నాటకమిది. "ప్రతాపరుద్రీయం", "కన్యాశుల్కం" రెండు రాత్రుల రూపకాలు కాగా 1894 ప్రాంతాల నుంచి వివిధ నాటక రచనలు చేసినవారు కోలాచలం శ్రీనివాసరావు. అధికంగా చారిత్రక నాటకాలు రచించడంచేత "చారిత్రక నాటక పితామహుడు"గా పేరొందారు. ఆయన నాటకాలలో "కర్ణాటక రాజ్యనాశము" లేదా "రామరాజు చరిత్రము"నకు తెలుగుదేశ మంతటా విశేష ప్రాచుర్యం తెచ్చినవారు కోలాచలం మేనల్లుడైన బళ్ళారి రాఘవ. పానుగంటి లక్ష్మీ నరసింహారావు గారు రచించిన తొలి నాటకం "నర్మదాపురుకుత్సీయము" 1900లో ప్రకటితమైంది. ఆయన నాటకాలలో "రాధాకృష్ణ", "పాదుకాపట్టాభిషేకం", "కంఠాభరణము" ప్రసిద్ధమైనవి. " 1900 నాటికి తెలుగు నాటక రచన, ప్రదర్శన వ్యాసంగాలు తెలుగుదేశంలోని అన్ని ప్రాంతాలకూ వ్యాపించాయి. 1906–20 మధ్య కాలంలో బయల్దేరిన "హరిశ్చంద్ర" నాటకాలు 13. "సారంగధర 8. ఇంకా అనేక ఇతర నాటకాలు. ధర్మవరం రామకృష్ణమాచార్యుల ప్రభావం వల్ల నాటకాలలో పద్యాలకు, పాటలకు విలువ హెచ్చిన కాలమిది. ఈ కాలంలోని ముఖ్య విశేషం తెలుగుదేశంలో వ్యాపార నాటకరంగం విజృంభించడం. 1913 ప్రాంతాల్లో కృష్ణా మండలంలో నాటక పోటీలు ప్రారంభమై దేశమంతటా వ్యాపించాయి. "గయోపాఖ్యానం", "పాండవ ఉద్యోగ విజయములు", "బొబ్బిలి యుద్ధం", "రంగూన్ రౌడి" మొదలగు నాటకాలకు విడివిడిగా పోటీలు జరిగాయి. 1929లో ఆంధ్ర నాటక కళా పరిషత్తు తెనాలిలో స్థాపించబడింది. 1930 నుంచి సాంఘిక నాటకోద్యమం విజృభించింది. "విశ్వశాంతి", "ఎన్.జీ.ఓ.", "మా భూమి", "కీర్తిశేషులు", "నిర్మల" "కుక్క" వంటి నాటక రచనల ద్వారా రచయితలు సమాజంలో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. 1935–44 మధ్య కాలంలో రేడియో రూపకం ఆవిర్భవించి అభివృద్ధి చెందింది. కాళ్ళకూరి నారా యణరావు రచించిన "చింతామణి", "వరవిక్రయం", "మధుసేవ" సమస్యల ఆలంబనగా వెలసిన నాటకాలు. ఇలా వుండగా సంప్రదాయాల ఆధిక్యాన్ని రూపుమాపడం కోసం రచనలు చేసినవారు త్రిపురనేని రామస్వామి, ముద్దుకృష్ణ, గుడిపాటి వెంకట చలం, ఆమంచర్ల గోపాలరావు మొదలగువారు. ఈ కాలంలో దువ్వూరి రామిరెడ్డి గారి "కుంభరాణా", విశ్వనాథ సత్యనారాయణ "నర్తనశాల" ఉత్తమ విషాద రూపకాలు. 1930 తర్వాత ఆంధ్ర రాష్ట్ర ఉద్యమానికి సంబంధించిన నాటకాలు కూడా వెలిశాయి. 1944–45 తరువాతి కాలాన్ని నాటక/నాటిక పోటీల యుగం అనవచ్చు. 1937 నుంచి రేడియో నాటికలు, 1944–45 నుంచి రంగస్థల ఏకాంకికలు పుంఖాను పుంఖాలుగా వెలువడు తున్నాయి. 1964లో ఎన్.ఆర్.నంది రచించిన "మరో మొహెంజొదారో" నాటకం ద్వారా తెలుగు నాటక ప్రయోగంలో "ఫ్రీజ్" ప్రవేశించింది. ఆ తరువాత లెక్కలేనన్ని ప్రయోగాలు ఆధునిక నాటకరంగాన్ని వరించాయి. సాంఘిక నాటకాలలో లేజర్ టెక్నిక్‌ను వాడడం ద్వారా సైంటిఫిక్ పోకడలను సైతం గ్రహించి ప్రదర్శించే అవసరం అనివార్యం అయింది. ఇక ప్రస్తుతం రంగస్థలానికి కావల్సిన సౌకర్యాలు సరైన థియేటర్లు లేవు. ఏదో హాలులో నాటకం వేయ్యాల్సిన పరిస్థితులు. అతి ముఖ్యమైన మైకులూ, స్పీకర్ సిస్టములూ ఉండవు. ఉన్నా సరిగా పనిచేయవు. మైకులు మొరాయించని నాటకం ఉండదూ అంటే అతిశయోక్తి కాదు. నటులూ అంటే సినిమా నటులే అన్న ఒక అభిప్రాయం బలంగా నాటుకు పోయింది. సినిమాల్లో నటన ముక్కలు ముక్కలుగా చిత్రీకరించ బడుతుంది. నాటకంలో ఏకబిగిన మొత్తం సన్నివేశంలో నిమగ్నమై నటించాలి. అది చాలా కష్టం. నాటకాలు వేసిన వాళ్ళు సినిమాల్లో రాణిస్తారేమో కానీ, సినిమా నటులు నాటకాల్లో రాణించడం అంత సులభం కాదు. ఇది వరకు తెలుగు సినిమా నటుల్లో అధికులు నాటక రంగం నుండి వచ్చిన వారే అన్న విషయం గుర్తుంచు కోవాలి. ఏటా నంది నాటకాలు పేరు చెప్పి ఓ పది పదిహేను నాటకాలు వేయించి ప్రభుత్వమూ చేతులు దులిపేసు కుంటింద్. ప్రభుత్వాలు చొరవ తీసుకుని, నాటక సంస్థలకు చేయూత అందించి, ప్రోత్సహిస్తే తప్ప మినుకు మినుకు మంటూ అరి పోవడానికి సిద్దంగా ఉన్న నాటకరంగం బతికి బట్ట కట్టడం కష్టం. ఈ విషయాన్ని ప్రభుత్వాలు ఇకనైనా గ్రహించక పోతే చరమాంకంలో ఉన్న నాటక రంగం తెర మరుగుకాక తప్పనిస్థితి నెలకొంది.

# నాటకరంగంలో స్థానం వారి వైశిష్ట్యం

ఆంధ్ర నాటక రంగ చరిత్రలో నరసింహారావుది ప్రత్యేక స్థానం. నాటక రంగం మనగలిగినంత కాలం ఆయన పేరు శాశ్వతంగా నిలిచి పోతుంది. ఆయన స్త్రీ పాత్రధారణలో అసాధారణ ప్రజ్ఞ కనబరచి నాటక రంగానికే వన్నె తెచ్చారు. పురుషులే స్త్రీ వేషాలు వేసే ఆ నాటి రోజుల్లో రంగస్థలంపై విభిన్నమైన, పరస్పర విరుద్ధ మయిన పాత్రలను ధరించి, ధరించిన ప్రతి పాత్రలోను తమదైన ప్రత్యేకతను చూపించి లీనమై, ముప్ఫయి సంవత్సరాలపాటు లక్షలాది మంది ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసిన ప్రతిభ ఆయనకే సొంతం. నటకావతంస, నటశేఖర, నాటకకళా ప్రపూర్ణ, పద్మశ్రీ వంటి బిరుదులు, పురస్కారాలు ఆయనను వరించాయి. స్థానం నరసింహారావు (సెప్టెంబర్ 23, 1902 – ఫిబ్రవరి 21, 1971) ప్రసిద్ధ రంగస్థల, తెలుగు సినిమా నటులు. సత్యభామ, చిత్రాంగి మొదలైన అనేక స్త్రీ పాత్రలను సుమారు 40 సంవత్సరాలకు పైగా ధరించి 3వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. ప్రేక్షకాభిమానంతో సహా పద్మశ్రీ పురస్కారం పొందాడు. స్థానం నరసింహారావు 1902, సెప్టెంబర్ 23 న హనుమంతరావు, ఆదెమ్మ దంపతులకు గుంటూరు జిల్లా బాపట్ల లో జన్మించారు. ఆయన చిన్నతనంలో కూచిపూడి భాగవతులు వచ్చి బాపట్లలో ప్రదర్శనలు ఇచ్చేవారు. అందులో వెంపటి వెంకటనారాయణ అనే ఆయన భామ వేషం అద్భుతంగా కట్టేవారట. ఆ స్త్రీ వేషం తన మనసులో ఎంతో ఆదరంతో మనసులో నిలిచి పోయి ఉండేదని చెప్పారు. ఈ దృశ్యాలన్నీ ఆయన రంగస్థల ప్రవేశం చేయడానికి దోహ దం చేశాయి. 1921లో బాపట్లలోనే జంటకవులైన తిరుపతి వేంకట కవులకు, కొప్పరపు కవులకు శతావధానం పోటీ జరిగింది. నెగ్గిన తిరుపతి వేంకటకవులని సత్కరిం చాలని భావించారు. ఆ సందర్భం గా ప్లీడరు గుమస్తాల బృందం చేత సత్య హరిశ్చంద్ర నాటకం వేయించాలని నిర్ణయించారు. ఆహ్వానాలు వెళ్లిపోయాయి. కానీ చంద్రమతి వేషధారి అస్వస్థుడై రాలేకపోతున్నట్టు చివరి నిమిషం లో తెలిసింది. ప్రత్యామ్నాయం ఏదీ సాధ్యం కాలేదు. చంద్రమతి పాత్రధారి మరొకరు దొరకలేదు. మరో నాటకం వేద్దామంటే పాత్రధారులంతా లేరు. గుండెల్లో రాయిపడింది. అప్పుడే ఆపద్బాంధవుడిలా స్థానం దొరికాడు చోర గుడి హనుమంతరావుకి. వారి నాటకం రిహార్సల్స్ జరుగు తున్నప్పుడు వెళ్లి కూర్చోవడంతో పద్యాలన్నీ వచ్చేశాయి. ఒకసారి ఎవరూ లేనప్పుడు పాడుకుంటూ ఉంటే హనుమంతరావు విన్నారు. ఆ ధైర్యంతోనే చంద్రమతి వేషం వేయించారు. స్థానం వారికి చిన్న తనంలోనే చిత్రలేఖనం కూడా అబ్బింది. ఆ కళతోనే, వేరే ఒకరి ఇంట రహస్యంగా తన వేషం తనే వేసుకున్నారాయన. చిన్న చిన్న లోపాలు ఉన్నా అరంగేట్రంలోనే తిరుపతి కవుల ఆశీస్సులు అందుకున్నారు స్థానం. తెనాలిలోని శ్రీరామ విలాస సభలో ప్రవేశించి ఆకాలంలోని గొప్ప నటులందరి సరసన పాత్రలు ధరించి దేశమంతటా పర్యటించి అపారమైన అనుభవం సంపాదించారు. వరంగల్‌లో 'కృష్ణలీల' నాటకంలో యశోద వేషం వేసినందుకు ఆయన జీవితంలో తొలి బంగారు పతకం వచ్చింది. అనతికాలంలోనే ఆయన పేరు మారుమోగి పోయింది. కాపురం బాపట్ల నుంచి తెనాలికి మారింది. "శ్రీరామవిలాస సభ" అనే నాటక సమాజాన్ని స్థాపించి నటననే జీవికగా చేసుకున్నారు. రోషనార (రోషనార నాటకం), తామినా (రుస్తుం సొహరాబ్ నాటకంలో), సంయుక్త (రాణీ సంయుక్త), శకుంతల (అభిజ్ఞాన శాకుంతలం), సత్యభామ (శ్రీకృష్ణ తులాభారం), చిత్రాంగి (సారంగ ధర), దేవదేవి (విప్రనారాయణ), కోకిల (కోకిల నాటకం), మల్లమ్మ (బొబ్బిలి), మధురవాణి (కన్యా శుల్కం), అనసూయ (అనసూయ నాటకం), మురాదేవి (చంద్రగుప్త), చింతామణి (చింతామణి), సుభద్ర (వీరాభిమన్య), సరళ (ఛత్రపతి శివాజీ), విద్యాధరి (కాళిదాసు), చండిక (చండిక నాటకం) వంటి పాత్రలు వేశారు. ఎన్ని పాత్రలు పోషించినా,



ఆయన వేసిన సత్య భామ పాత్ర పోషణ న భూతో న భవిష్యతి. "మీర జాల గలడా నా యానతి" అన్న పాటకు ఆయన చేసిన గాత్రం, చూపిన అభినయం నాటక ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయాయి. ఆంధ్రదేశంలో దాదాపు 3,000 సార్లు రంగస్థలం మీద పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించి ప్రజాభిమానాన్ని చూరగొన్నాడు. శృంగార రసాన్ని ప్రతిబింబించే రీతిలో సత్యభామ పాత్ర, ప్రణయానికి చిత్రాంగిగా, వీరరసాన్ని చిత్రించడంలో రోషనార నాటకంలో రోషనారగా, వలపుల చింతామణిగా, ప్రణయదేవతగా, భక్తురాలిగా, దేవదేవిగా, మధురాతి మధురమైన మధుర వాణిగా నవరసాలు కలిగిన పాత్రలను ప్రతిభావంతంగా పోషించాడు. వేషధారణ, వస్త్రాలంకరణలో స్థానం వారిది ఒక ప్రత్యేకత. రకరకాల చీరకట్టు సొగసులతో మనోహరంగా రంగస్థానం మీదకు ప్రవేశించి ప్రేక్షకుల్ని మంత్ర ముగ్ధుల్ని చేశారు. వీరు సినీ రంగంలో రాధాకృష్ణ (1939), సత్యభామ) వంటి కొన్ని సినిమాలలో నటించారు. 1931 నుండి 1942 వరకు మద్రాసులో సినీనటుడిగా వున్నారు. ఆయన పాడిన పాటలు, పద్యాలు గ్రామ ఫోన్ రికార్డులుగా వచ్చి శ్రోతల్ని ఎంతగానో అందించాయి. తన నటనానుభవాలను చేర్చి "నట స్థానం" అనే గ్రంథాన్ని ఆయన రచించారు. స్థానం నరసింహారావు 1971 ఫిబ్రవరి 21 తేదీన మరణించారు. 1956లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ఆయన ఈ బహుమతిని పొందిన తొలి ఆంధ్రుడు, కళాకారుడు. ఆయన రంగ స్థలం పై చూపించిన సమయ స్ఫూర్తికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతి తెలుగు వాచకంలో ఒక పాఠం కూడా పెట్టింది. అయన నటనకు ముగ్ధులైన రంగూన్ ప్రజలు 1938లో బంగారు కిరీటాన్ని బహూకరించారు.

# నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా
# గమ్యస్థానాలకు చేరుకోవాలి..





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఏప్రిల్15,(సూర్యరేఖ)**వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.99 రోజుల ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. చంద్రయ్య,గుడిపేట పోలీస్ బెటాలియన్ అడ్మిన్ వెంకటరాములు,జిల్లా రవాణా అధికారి గోపికృష్ణలతో కలిసి జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని,ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని,సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు.అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్ లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు.ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి,మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని,18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీస్,రవాణాశాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు.అతివేగం చాలా ప్రమాదమని,వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు.రోడ్డు భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని,ఇందులో భాగంగా బ్రీత్ ఎనలైజర్స్,స్పీడ్ గన్స్ అవసరం మేరకు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సమస్యల
# పరిష్కారానికి టీఎన్టీయూసీ కార్మికబాట..






**బెల్లంపల్లి,ఏప్రిల్15 (సూర్యరేఖ)** సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని,గనుల ప్రాంతాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని లక్ష్యంగా టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మికబాట కార్యక్రమం బెల్లంపల్లి సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో నాయకులు వార్డుల వారీగా పరిశీలించి,కార్మికులతో మాట్లాడారు. బెల్లంపల్లిలో సింగరేణి ఆధీనంలోని 34వార్డుల్లో నీటి సరఫరా,క్వార్టర్స్ మరమ్మత్తులు వంటి పనుల కోసం కార్యాలయం ఏర్పాటు చేసినప్పటికీ,పలు సమస్యలు పరిష్కారం కాకపోవడం కార్మికులు వివరించారు.బస్తీల్లో ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన వాటర్ పైప్‌లైన్లు పాడైపోయి,రంధ్రాలు పడటంతో నీరు వృథాగా పోతుందని,జేఈ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జేఈ,పైప్‌లైన్ మరమ్మత్తులకు అవసరమైన మెటీరియల్,పర్మనెంట్ వెల్డర్ లేరని తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ, సింగరేణిలో అమలు కావడం లేదని తెలిపారు. ఎనిమిది గంటల పని చేయించాల్సిన చోట12 గంటలు పనిచేయించుకుంటున్నారని, కాంట్రాక్టర్లు సరైన వేతనం చెల్లించడం లేదని కార్మికులు ఆరోపించారు.డ్రైవర్లకు కూడా తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇక బెల్లంపల్లిలో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి పి.మణిరామ్ సింగ్ కోరారు. సింగరేణిలో గుర్తింపు పొందిన కార్మిక సంఘం సమస్యల పరిష్కారంలో విఫలమవడంతో మేనేజ్‌మెంట్ స్పందించడం లేదని నాయకులు విమర్శించారు.వెంటనే మందమరి జీఎం సివిల్ డిపార్ట్‌మెంట్ సమస్యలను పరిష్కరించాలని, లేదంటే సివిల్ కార్యాలయం,జీఎం కార్యాలయం ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ నాయకులు గజ్జి దుర్గయ్య, గైని తిరుపతి,బొల్లు మల్లయ్య, బి.కుమార్, ఎం.రాజయ్య,ఎండి అన్వర్, ఎస్.ఎస్.పాండే,జి.శ్యామ్,మేకల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.


## నేడు తులజాభవాని ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు..

**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్15(సూర్యరేఖ)** కార్వాన్,భాంజేవాడి,మరాఠా బస్తీలో గల శ్రీతులజా భవాని మాతా మందిరం18వ వార్షికోత్సవ వేడుకలు స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీపరాభవ నామ సంవత్సర చైత్ర బహుళ చతుర్దశి,అమావాస్య తేది 16న గురువారం ఘనంగా నిర్వహించడం జరుగుతోందని ఆలయ కమిటీ చైర్మన్ పరమేశ్వరరావు,తాండేకర్,మహిళా అధ్యక్షురాలు గులాబ్ జాగ్ తాప్,అధ్యక్షులు ఆనంద్ రావు,తాండేకర్లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...తులజాభవాని మందిరము 18వ వార్షికోత్సవ పూజా కార్యక్రమములు వివరిస్తూ.. 16న గురువారం తెల్లవారు జామున ఉదయం 5గం.లకు అభిషేకము,తదుపరి అమ్మవారి అలంకరణ,హవన కార్యక్రమము, ఉ.9గం.లకు ప్రసాదం,అన్న దాన కార్యక్రమము,ఉంటుందని,రాత్రి 8గం.ల నుండి సంపూర్ణ రాత్రి వరకు అమ్మవారి గోందల్ కార్యక్రమ నిర్వహించబడునని తెలిపారు.కావున భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమములో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని,తీర్థ ప్రసాదములు,అన్నదాన కార్యక్రమములో పాల్గొని శ్రీతులజా భవాని అమ్మవారి ఆశీర్వాదము తీసుకోని,జగన్మాత కృపకు పాత్రులు కాగలరని



మనవి చేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బల్వంత్ బోలే,ప్రధాన కార్యదర్శులు రాజేందర్ కుమార్ షిండే,అరవింద్ కుమార్ ఇంగ్లే,కోశాధికారులు జనాజ్ మోహన్ రావు,సంతోష్ భోలే,ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందరాజ్ జర్తాప్,రాజేందర్ కుమార్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ మార్కండేయ భవనంలో 18న గరికిపాటి అమృత ప్రవచనములు.




**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్ 15(సూర్యరేఖ)** పద్మశాలీయులకు పుట్టినిల్లు అయిన కార్వాన్ లోని శ్రీశివ మార్కండేయ స్వామి దేవాలయంలో ఈనెల 18వ తేది,శనివారం రోజున సా.6 గం॥లకు పద్మశ్రీ డా॥ శ్రీగరికిపాటి నరసింహారావుచే అమృత ప్రవచన ములు వల్లించడం జరుగుతోందని శ్రీశివ మార్కండేయ స్వామి దేవాల యం ట్రస్ట్ పేర్కొంది.పరిసర ప్రాంత ప్రజల్లో సకాలంలో హాజరు కావలసిందిగా శ్రీశివ మార్కండేయ స్వామి దేవాలయం ట్రస్ట్ స్వాగతం పలుకుతోందని తెలిపారు.

## అణగారిన వర్గాల తలరాతలు మార్చిన మహనీయుడు అంబేద్కర్..

భారతీయ జనతా పార్టీ అనుబంధ మహిళ మోర్చా లంగర్ హౌజ్ డివిజన్ అధ్యక్షురాలు కెంసారం సరళ



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్15(సూర్యరేఖ)** అణగారిన వర్గాల ప్రజలు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు పొందుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భారతీయ జనతా పార్టీ అనుబంధ మహిళ మోర్చా లంగర్ హౌజ్ డివిజన్ అధ్యక్షురాలు కెంసారం సరళ అన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అతి పెద్దదైన భారత రాజ్యాంగం లిఖించడంలో అగ్రగామిగా నిలిచిన వ్యక్తి ప్రజాస్వామ్య పరిరక్షణ కర్త అంబేద్కర్ అందరికీ సమన్యాయం కల్పించడం కోసం అహర్నిశలు పాటుపడ్డ చైతన్య కిరణం అని భారతీయ జనతా పార్టీ అనుబంధ మహిళ మోర్చా లంగర్ హౌజ్ డివిజన్ అధ్యక్షురాలు కెంసారం సరళ అన్నారు.లంగర్ హౌస్ డివిజన్ పరిధిలో డివిజన్ ఎస్సి మోర్చా అధ్యక్షులు రజిని కాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన డా.బిఆర్. అంబేద్కర్135వ జయంతి వేడుకలల్లో ముఖ్యఅతిథిగా మహిళ మోర్చా లంగర్ హౌజ్ డివిజన్ అధ్యక్షురాలు కెంసారం సరళ,అతిథిగా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రజినీకాంత్ లు పాల్గొని డా.బి ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంబేద్కర్ బాల్యంలో అవమానాలు తట్టుకున్న ప్రజల అభ్యున్నతికి కృషి చేసాడని,రాజ్యాంగరచన చేసిన మేధావి అంబేద్కర్ దళితుల పట్ల జరిగే వివక్షత తట్టుకోలేక వారికోసం న్యాయమైన కృషి చేసాడన్నారు.భారత సంవిధాన కవచం అంబేద్కర్ అని,అడుగడుగునా అస్పృశ్యత నివారణకు మానవ సమాజాన్ని సమైక్యం చేస్తూ సర్వసమానతా ఆకాంక్షించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు దొమటి శ్రీకాంత్,మాజీ అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్ రెడ్డి,యువ మోర్చా అధ్యక్షుడు నితీష్ రెడ్డి,వ్యాస్, గోవర్దన్, పూర్ణచంద్ర రావు,రాజేష్,శ్రవణ్,సంతోష్ కుమార్,సరిత తదితరులు నివాళులు అర్పించారు.

## మల్లాపూర్‌లో ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజ మహోత్సవం..



**ఉప్పల్,ఏప్రిల్15(సూర్యరేఖ)** మల్లాపూర్‌లోని నాగలక్ష్మినగర్‌లో ఉన్న శ్రీసాయి విద్యానికేతన్ స్కూల్ ప్రాంగణంలో మల్లాపూర్ గురు స్వాముల ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అయ్యప్పస్వామి ఆశీస్సులు తీసుకుని భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ మహోత్సవంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మల్లాపూర్ గురు స్వాములకు,నిర్వాహకులకు నెమలి అనిల్ కుమార్ అభినందనలు తెలిపారు.

# మద్దతు ధర కాగితాలపైనే..
# .రైతు కష్టం దళారుల దయపాల”

రెండు కోట్ల లాభం చేతుల మధ్య జారిపోతుంది.. కొనుగోలు కేంద్రం కోసం రైతుల రాత్రి బతుకులు.!”

“ధర ఉంది...కానీ కొనుగోలు కేంద్రం లేదు!.రైతు కష్టానికి దళారి ధరే మిగిలింది”.

**రామయంపేట,ఏప్రిల్15(సూర్యరేఖ)** రైతు చెమటతో పండిన పంటకు సరైన ధర రావాలని ఆశపడుతుంటే,వ్యవస్థలోని లోపాలు అతని ఆశలను చిద్రముచేస్తున్నాయి.నిజాంపేట మండలం బచ్చరాజ్‌పల్లి గ్రామంలో ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొంది.సుమారు1000నుంచి1100ఎకరాల్లో రైతులు మక్కజొన్న పంటను సాగు చేసినా, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2400 ఉండగా,దళారులు మాత్రం కేవలం రూ.1800మాత్రమే చెల్లిస్తున్నారు.దీంతో రైతులకు పెట్టుబడి కూడా తిరిగి రాక తీవ్ర నిరాశ అలుముకుంది.గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలన్న రైతుల ఆకాంక్ష ఇంకా నెరవేరలేదు.గ్రామ సర్పంచ్ చిమ్మనమైన శైలజ శ్రీనివాస్ ఈ సమస్యను పరిష్కరించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తూ సంబంధిత అధికారులతో పాటు మెదక్ ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లారు.అయినప్పటికీ నిజాంపేట మండలానికి కేటాయించాల్సిన కొనుగోలు కేంద్రాన్ని తక్కువ దిగుబడి ఉన్న రామాయంపేటకు మళ్లించడం రైతుల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. బచ్చరాజ్‌పల్లి నుంచి రామాయంపేటకు పంట తరలించడం రైతులకు భారంగా మారింది.రవాణా ఖర్చులు,సమయపాలన సమస్యలు రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అంతేకాకుండా ఇప్పటివరకు అక్కడ కూడా కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో రైతులు రాత్రిళ్లు కొనుగోలు కేంద్రాల వద్దే నిద్రించాల్సిన దుస్థితి నెలకొంది.ఈ గ్రామంలో ఎకరాకు సుమారు 30 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది.మొత్తం ఉత్పత్తి సుమారు 33వేల క్వింటాళ్లకు చేరుతోంది.ప్రభుత్వం ద్వారా కొనుగోలు జరిగితే క్వింటాల్‌కు రూ.600 లాభం రైతులకు అందే అవకాశం ఉంది.అంటే మొత్తం మీద సుమారు రూ.1.98 కోట్ల లాభం ఒక గ్రామానికే దక్కే అవకాశం ఉంది.కానీ కొనుగోలు కేంద్రం లేకపోవడంతో ఈ లాభం దళారుల చేతుల్లోకి వెళ్లిపోతోంది.“ఇప్పటికైనా నిజాంపేటలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి



రైతులను ఆదుకోవాలి”అని సర్పంచ్ శైలజ శ్రీనివాస్ అధికారులను కోరుతున్నారు.రైతుల ఆవేదనకు స్పందించి వెంటనే చర్యలు తీసుకోకపోతే,వ్యవసాయం మీద నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రైతు కష్టానికి న్యాయం ఎప్పుడు.?అన్న ప్రశ్నకు సమాధానం కోసం నిజాంపేట రైతులు ఎదురుచూస్తున్నారు.

# పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో
# ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం..

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పులిగుండాల ప్రాజెక్ట్ పరిసరాల్లో కాటేజీల నిర్మాణానికి 4కోట్లు మంజూరు..

కనకగిరి హిల్స్ అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలి..

పర్యాటకుల సౌలభ్యం కోసం డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి..

ఎకో టూరిజం ప్రాజెక్ట్ ను ప్రారంభించి,పరిశీలించిన డిప్యూటీ సీఎం,మంత్రి పొంగులేటి





**ఖమ్మం,పెనుబల్లి,ఏప్రిల్ 15(సూర్యరేఖ)** పెనుబల్లి మండలం బ్రాహ్మళ్లకుంట గ్రామంలోని పులిగుండాల ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.డిప్యూటీ సీఎం బుధవారం, రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,పిసిసి ఎఫ్ సువర్ణ,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సిపి సునీల్ దత్,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమానాయక్,జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్,లతో కలిసి పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ను ప్రారంభించి పరిశీలించారు.ఈ సందర్భంగా బోటింగ్,వాటర్ ఫాల్స్,జంగిల్ సఫారీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఈ అందమైన ప్రదేశాన్ని పరిచయం చేసిన స్థానిక ఎమ్మెల్యే,డి.ఎఫ్.ఓ.లకు కృతజ్ఞతలు తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటో ందని, తెలంగాణలోని ప్రకృతి సౌందర్యాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పులిగుండాల ప్రాజెక్ట్ నీటి పరిసర ప్రాంతాల్లో రెండు వైపులా కాటేజీల నిర్మాణానికి 4 కోట్లు సిఎస్ఆర్ నిధుల నుండి మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో ఒకటిగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... కనకగిరి హిల్స్ వంటి అందమైన ప్రాంతాలను సందర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎకో టూరిజం క్రింద రాష్ట్రంలో టాప్ 3గమ్యస్థానాలలో ఒకటిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన పూర్తి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని,అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిపై పూర్తి దృష్టి సారించిందన్నారు.అలాగే ఈ ప్రాంతానికి వెళ్లే యాక్సెస్ రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి తక్షణమే



అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు ఆ ప్రాజెక్ట్ నుండి ఈ ప్రాంతానికి నీటిని తీసుకువచ్చి నిరంతర నీటి సరఫరా కల్పించే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు.ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ. ..చెట్లు లేకుండా జీవనం సాధ్యం కాదని,మనిషి జీవితం చెట్లపై ఆధారపడి ఉందని తెలిపారు. కనకగిరి హిల్స్‌కు ఎకో టూరిజం క్రింద నిధులు,నీలాద్రి హిల్స్‌కు దేవాలయ పర్యాటక అభివృద్ధి క్రింద నిధులను డిప్యూటీ సీఎం,మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ,కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుపంపిణీ చేసిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,ఏప్రిల్15(సూర్యరేఖ)**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో వెంకట్ రెడ్డినగర్ డివిజన్ కి చెందిన రాజేందర్ బాబుకి మంజూరైన రూ.70వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంగా మారిందని పేర్కొన్నారు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ప్రభుత్వ సహాయం లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్న నాయకత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయడమైనది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండున్నర సంవత్సరాల వ్యవధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ ఎప్పటికప్పుడు చెక్కుల పంపిణీ జరుగుతోం దని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు గుమ్ముల భాను, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ రాఘవేంద్ర,ప్రకాష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ బిజెపి యువ మోర్చా అధ్యక్షునిగా ఆడెపు రమేష్ నియామకం



**ఉప్పల్,ఏప్రిల్15(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ బిజెపి యువమోర్చా అధ్యక్షునిగా ఆడెపు రమేష్ ని నియమస్తూ ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతన యువమోర్చా అధ్యక్షులుగా ఎన్నికైన ఆడెపు రమేష్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి అధిష్టాన వర్గం డివిజన్ యువమోర్చా అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ సీనియర్ నాయకులకు జిల్లా నాయకులకు ప్రత్యేకంగా అభినందన తెలియజేశారు. డివిజన్లో యువమోర్చాను మరింత బలపరుస్తూ పనిచేస్తానని,అధిష్టాన వర్గం నిర్ణయించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా డివిజన్లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని, అనడానికి తన నియామకమే ఒక ఉదాహరణ అని ఆడెపు రమేష్ పేర్కొన్నారు.దేశానికి వెన్నుముక యువతేనని తప్పకుండా తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన ఫణీంద్ర,నాకు పదవి రావడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షులు శిల్పారెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి,బలవంతచారి,డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్,కోశాధికారి దువ్వల రమేష్ లకు,నా తోటి సహచరులకు అందరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రామ ఆరోగ్యంపై ముప్పు..గుంపెల్లగూడెంలో పందుల ఫామ్‌పై ఉద్రిక్తత

**మూడో నోటీసు ఇచ్చినా యజమాని నిర్లక్ష్యం--కఠిన చర్యలు తీసుకోవాలంటూ ప్రజల డిమాండ్**




**కారేపల్లి,ఏప్రిల్15(సూర్యరేఖ)** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గుంపెల్లగూడెం గ్రామంలో పందుల ఫామ్ వ్యవహారం ఉద్రిక్తతకు దారితీస్తోంది.గ్రామ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిన ఈ ఫామ్‌పై అధికార యంత్రాంగం మూడోసారి నోటీసు జారీ చేసినప్పటికీ యజమాని స్పందించకపోవడం పరిస్థితిని మరింత ఆందోళనకరంగా మార్చింది.గ్రామ పరిసరాల్లో కొనసాగుతున్న పందుల ఫామ్ కారణంగా తీవ్ర దుర్వాసన వ్యాపించడంతో పాటు పరిశుభ్రత పూర్తిగా దెబ్బతిన్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీని ప్రభావంతో ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. రోజువారీ జీవనం కష్టసాధ్యంగా మారిందని వారు వాపోతున్నారు.ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సర్పంచ్ కృష్ణవేణి,పంచాయతీ కార్యదర్శి,ఉపసర్పంచ్ శంకర్ కలిసి ఫామ్ యజమానికి మూడోసారి నోటీసు అందజేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని,తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంగా హెచ్చరించినప్పటికీ యజమాని వైఖరిలో మార్పు లేకపోవడం ప్రజల్లో తీవ్ర అసహనానికి దారి తీసింది.“మా ప్రాణాలతో ఆటలాడే పరిస్థితి ఇక సహించం..వెంటనే ఫామ్‌ను మూసివేయాలి..లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం”అంటూ గ్రామస్తులు ఘాటుగా హెచ్చరిస్తున్నారు. అవసరమైతే రోడ్లపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేయడానికి సిద్ధమని వారు స్పష్టం చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ,సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని ఫామ్‌ను మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు

# కల్లూరులో రూ.10.50 కోట్లతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం..

కల్లూరు నారాయణపురంలో రూ.2.75 కోట్లతో 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన..

కల్లూరు మండలం నారాయణపురంలో 33/11కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన..

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం/కల్లూరు,ఏప్రిల్ 15(సూర్యరేఖ )**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ,సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సిపి సునీల్ దత్,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో పర్యటించారు. ముందుగా కల్లూరు మండలంలో నారాయణపురం గ్రామంలో రూ.2.75 కోట్ల అంచనాతో నిర్మించనున్న 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి,రూ.10.50 కోట్లతో నిర్మించిన వైద్య విధాన పరిషత్‌కు చెందిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్యుత్,వైద్య సేవలు,మౌళిక సదుపాయాలు అందించడమే సెంటర్ ద్వారా కల్లూరు, తల్లాడ,పెనుబల్లి మండలాల పరిసర పలు గ్రామాలకు చెందిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతోనే ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని తెలిపారు.33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. ..ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని,విద్యుత్,ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ,కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్, వైద్యాధి కారులు, విద్యు త్ శాఖ,సంబంధిత శాఖల అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అత్యాధునిక అంతరిక్ష ప్రయోగశాల ప్రారంభం..







భారత అంతరిక్ష పరిశోధన సంస్థ స్ఫూర్తితో నూతన విద్యా విధానం ఎన్.ఇ.పి2020 భాగంగా ప్రయోగశాల ఏర్పాటు

**ఉప్పల్,ఏప్రిల్15(సూర్యరేఖ)** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అంతరిక్ష ప్రయోగశాల ప్రారంభోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానో పాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసెఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇస్రో రిటైర్డ్ సైంటిస్ట్ జి. శ్రీనివాసరావు,సి.సి.ఎం.బి సైంటిస్ట్ డాక్టర్ సచిన్ సింగ్,పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్,లు విచ్చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ అంతరిక్ష ప్రయోగశాలను ప్రారంభిస్తున్నట్లుగా పేర్కొన్నారు.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ స్ఫూర్తితో నూతన విద్యా విధానం ఎన్.ఇ.పి 2020 లో భాగంగా ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు.ఈ ప్రయోగశాలలో అత్యాధునిక టెలిస్కోపులు,రాకెట్ నమూనాలు, శాటిలైట్ నమూనాలు మరియు సౌర కుటుంబం వంటి అనేక విజ్ఞానశాస్త్ర,నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా పొందుపరచడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఇస్రో రిటైర్డ్ సైంటిస్ట్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ...ఈరోజుల్లో అంతరిక్ష విజ్ఞానం ఎంతో కీలకమని,విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఈ అంతరిక్ష ప్రయోగశాల ఒక గొప్ప వేదిక అవుతుందని ,ఆకాశమే హద్దుగా విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం ప్రాణానికి రక్షణ..

ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలి..

మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి..

ఎస్ఐ కోటేశ్వరరావు



**మరిపెడ,ఏప్రిల్15(సూర్యరేఖ)** హెల్మెట్ ధరించడం ప్రాణానికి రక్షణ అని,ఇది అందరి బాధ్యత అని మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.బుధవారం ఆమె మరిపెడ మండలంలోని అనేపురం స్టేజి వద్ద గల భారతీ విద్యామందిర్ హైస్కూల్ లో 99రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మరిపెడ పోలీసుశాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ హెల్మెట్ ధరించడంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు మరిపెడ ఎస్ఐ కోటేశ్వరరావుతో కలసి హాజరై మాట్లాడుతూ...హెల్మెట్ ధరించడం భారం కాదని,అది మనకు ఇచ్చే రక్షణ అని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.ద్విచక్రవాహనంపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరిస్తే అనుకోకుండా ప్రమాదం సంభవిస్తే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. జరగబోయే ప్రమాదాలను ముందుగా ఊహించి తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు.హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలలో వాహనదారులు అధిక సంఖ్యలో మృతి చెందుతున్నారన్నారు. యజమాని లేకపోతే ఆ కుటుంబం రోడ్డున పడే ప్రమాదముందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. అనంతరం ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. వాహనదారులు చేసే చిన్నపాటి తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాలకు గురవుతారని,ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. వాహనదారులు క్షేమంగా గమ్యస్థానానికి చేరేందుకే రోడ్డు నిబంధనలు అమలు చేస్తున్నామని,వాటిని ఉల్లంఘించి ఇబ్బందులు పడవద్దని చెప్పారు .వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనానికి సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు.ఎడమ చేతి వైపు రోడ్డు నుంచే పాదాచారులు నడవాలని,జీబ్రా క్రాసింగ్ ఉన్న చోట రోడ్డును దాటాలని సూచించారు. చదువుకునే వయస్సులో విద్యార్థులు వాహనాలను నడపవద్దని సూచించారు.ప్రమాదం జరిగితే గాయాలు,ప్రాణనష్టం జరిగి మీకు,మీ కుటుంబానికి నష్టం జరుగుతుందన్నారు.ఇంటి నుంచి వాహనంతో బయటకు వచ్చిన ప్రతిసారి హెల్మెట్ ధరించమని మీ తండ్రికి చెప్పాలని విద్యార్థులకు సూచించారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు .సెల్ ఫోన్? మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,ట్రాఫిక్? రూల్స్ తప్పక పాటించాలన్నారు. మైనర్లు వాహనం నడపవద్దని,అతివేగంగా వాహనాలను నడపవద్దని,సీటు బెల్ట్ పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని తదితర విషయాలపై అవగాహన కల్పించారు.అనంతరం నిత్య జీవితంలో తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.బైకులపై హెల్మెట్ ధరించి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రవి నాయక్,నాయకులు అమృనా యక్,యాకయ్య, అలువాల ఉపేందర్ ప్రజాపతి,గంధసిరి బిక్షపతి, పాఠశాల కరస్పాండెంట్ కందాల శ్రీధర్ రెడ్డి, గుగులోతు రెడ్డి నాయక్,శ్రావణ్ ,గుగులోతు రాజేష్, పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్కేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు..




**చెన్నూర్,ఏప్రిల్15(సూర్యరేఖ)**భీమారం మండలం ఆర్కేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దరిపెల్లి స్వరూప మాట్లాడుతూ..విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు.వారి భవిష్యత్తు బంగారుమయం కావాలని ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని,విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టంగా అభివృద్ధి చేస్తోందని,అందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని విద్యార్థులు,తల్లిదండ్రులకు సూచించారు.రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రంగు రవీందర్,సిఆర్పి సాగర్, ఎంఆర్పీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బాబానగర్,హనుమాన్ నగర్ బస్తీల్లో త్వరలో సీసీ రోడ్లు వేయిస్తాం:

మాజీ కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్



**ఉప్పల్,ఏప్రిల్15(సూర్యరేఖ)**బాబానగర్,హనుమాన్ నగర్ బార్డర్లలో సిమెంటు రోడ్లు వేయలని కోరుతూ బస్తీ వాసులు మాజీ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్,ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు.హనుమాన్ నగర్ నుండి బాబానగర్ ఐస్ ఫ్యాక్టరీ చౌరస్తా వరకు భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం జరిగింది.ఐస్ ఫ్యాక్టరీ పక్క వీధి మరియు న్యూడిల్స్ వీధిలలో డ్రైనేజీ పనులకు నిధులు మంజూరైన కూడా ఇంకా పనులు ప్రారంభించలేదని మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. తొందరగా డ్రైనేజీలు పూర్తి చేసి సిమెంటు రోడ్డు వేయాలని కోరడం జరిగింది.వెంటనే జలమండలి అధికారులతో మాట్లాడిన మాజీ కార్పొరేటర్ పైపులు స్టాక్ లేని కారణంగా లేట్ అవుతుందని అధికారులు చెప్పడంతో తక్షణమే పైపులు తెప్పించి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించడం జరిగింది.సిమెంటు రోడ్లు కూడా తొందర్లోనే వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుజాత,రవి,సురేష్,గోపి,మనోజ్, పవన్,నరసింహ,గోపాల్ ,కరుణాకర్, రాధమ్మ, సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు..

మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తాం..

నిజాంపేట ఎస్ఐ రాజేష్..



**నిజాంపేట ,ఏప్రిల్15 (సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో బుధవారం ప్రజాపాలన 99రోజుల్లో భాగంగా రోడ్డు భద్రత నియమా లపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని ఎస్ఐ రాజేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అరైయ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో రోడ్డు భద్రత నియమాలు,మానవహారం,వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా హెల్మెట్,సీటు బెల్ట్ ధరించాలన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు వాహనాలు నడపాలని మైనర్లు వాహనాలు నడిపినట్లైతే అట్టి వాహనాన్ని సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు.మద్యం సేవించి వాహనం నడిపినట్లైతే అట్టి వారిపై కేసు నమోదు చేసి10వేలు జరిమానా విధిస్తామని హెచ్చరిం చారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సునీత,కానిస్టేబుల్ హరీష్,సర్పంచ్ నరేందర్,ఉపసర్పంచ్ బాబు,కార్యదర్శి నర్సింలు,ఉపాధ్యాయులు రమేష్, తదితరులు ఉన్నారు.

# వైభవోపేతంగా మాకుల వేంకటేశ్వరస్వామి 'పారువేట'..

పోటెత్తిన భక్తులు,కోలాహలంగా మారిన జాతర..

జాతరకు ఎండ తీవ్రత ఎఫెక్ట్..

ఎండ తాపానికి అల్లాడిన చిన్నారులు,వృద్ధులు..

ముగిసిన 'మాకుల జాతర'..

భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ ఈఓ ఎన్.వెంకట్రావు,ఆలయ నిర్వాహకులు

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీస్ బందోబస్తు..







**మరిపెడ,ఏప్రిల్15(సూర్యరేఖ)**మహిమాన్వితుడు, కోర్కెలు తీర్చే భక్తులకు కొంగు బంగారంగా బాసిల్లుతున్న మాకుల వేంకటేశ్వరస్వామి 'పారువేట' ఘట్టం బుధవారం కన్నుల పండువగా జరిందిి.తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు.స్వామివారికి ఎదురేగి దర్శనం పొందారు.మాకుల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు చైత్ర శుద్ధ ఏకదశి నుంచి చైత్ర శుద్ధ బహుళ త్రయోదశి వరకు అంగరంగా వైభవంగా రోజోక్క తీరుతో పూజలు నిర్వహిస్తారు.వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్యఘట్టమైన పారువేటతో ఈ జాతర ముగుస్తుంది.ఈ పక్షం రోజుల పాటు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు.-కన్నుల పండువగా క్రతువు..సమస్త లోక రక్షణ కోసం ఖడ్గం చేతబుచ్చుకున్న స్వామివారిని అశ్వవాహనంపై వేలాది భక్తుల మధ్య ఆలయ సమీపంలోని ఆరుబయట ఖాళీ వ్యవసాయ క్షేత్రాలకు తరలించారు.ఈ సందర్భంగా సుందరంగా అలంకరించిన తమ ఎడ్ల బండ్లు,ట్రాక్టర్లు పారువేటలో పాల్గొని ఆలయం,స్వామివారి చుట్టు ప్రదక్షిణలు చేశాయి.బ్రహ్మోత్సవాలలో అత్యంత ముఖ్యమైన పారువేట ఘట్టాన్ని ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల లక్ష్మినర్సింహాచార్యులు,లక్ష్మణా చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.స్వామి దర్శనం అనంతరం మారెమ్మతల్లికి జంతు బలులు ఇచ్చి బంధు మిత్రులకు విందు భోజనాలు ఏర్పాటు చేసి సంబురాలు చేసుకున్నారు.ఈ మహా ఘట్టాన్ని తిలకించడానికి వేలాదిగా తరలివచ్చిన వ్యవస్థాపక చైర్మన్ నల్లాన్ చక్రవర్తుల జగనాధాచార్యులు, ఆలయ అర్చకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా మరిపెడ సిఐ ఎల్.పవన్ కుమార్ నేతృత్వంలో ఎస్ఐలు వీరభద్రరావు, కోటేశ్వరరావు,గంద్ర సంతోష్, పిట్ల ప్రవీణ్ కుమార్,సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షిం చారు.మరిపెడ వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.కాగా ఈ సారి భానుడి ప్రతాపం అధికంగా ఉండటంతో చిన్నారులు,వృద్ధులు ఇబ్బంది పడ్డారు.జాతరకు హాజరైన అశేష భక్తజనంతో కోలాహలంగా మారింది.ఈ పారువేటకు మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గంట్ల రంగారెడ్డి,మాజీ సర్పంచ్ పానుగోత్,రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,కౌన్సిలర్లు బాదావత్ బేబీ శ్రీరవి,గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి, మెరుగు రాము,గంట్ల గౌతంరెడ్డి,గుగులోత్ నీల లచ్చిరాం,సత్యవతి యుగంధర్,ఇస్లావత్ తిరుపతి, లూనావత్ జియో రమేష్,రాములు, సురేష్, నాయకులు మెంచు అశోక్,గంధసిరి భిక్షపతి, అలువాల ఉపేందర్, మహేష్,తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల ఫణి కమల్, పెద్దలు, నాయకులు, యువత,అర్చకులు, పోలీస్ సిబ్బంది,ఆలయ సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు, సూర్యతేజ ఏజెన్సీస్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం, మజ్జిక పంపిణీ..ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీమాకుల వేంకటేశ్వరస్వామి జాతరకు తరలివచ్చిన అశేష భక్తులకు మరిపెడ పట్టణ కేంద్రానికి చెందిన సూర్యతేజ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ ఉప్పల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మజ్జిక పంపిణీ,చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండుటెండల్లో జాతరకు వచ్చే భక్తులకు మజ్జిక, మంచినీటిని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ధారావత్ సురేష్,సోమన్న, కౌన్సిలర్లు, నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు. ధాన్యలక్ష్మిరా రైస్ మిల్ యజమాని దారం నాగేశ్వరరావు,వసంత లక్ష్మి ఆధ్వర్యంలో చల్లని మంచినీటి పంపిణీ..మహిమాన్వితుడు శ్రీమాకుల వేంకటేశ్వరస్వామి జాతరకు తరలివచ్చిన అశేష భక్తులకు మరిపెడ పట్టణ కేంద్రానికి చెందిన ధాన్యలక్ష్మి రా రైస్ మిల్ యజమాని దారం నాగేశ్వరరావు,వసంతలక్ష్మి ఆధ్వర్యంలో చల్లని మంచినీటి పంపిణీ కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తులకు చల్లటి మంచినీరు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# బఫర్ జోన్ లోనే అభివృద్ధి..మూసి నిర్వాసితులకు పూర్తి న్యాయం..రైతులకు భరోసా...





ఎంఆర్డిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్

**రాజేంద్రనగర్,ఏప్రిల్15(సూర్యరేఖ)**మూసీనది అభివృద్ధి ప్రాజెక్టులో రైతులకు నివాసితులకు,నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వివి నరసింహారెడ్డి వెల్లడించారు.మూసీనది వెంట బఫర్ జోన్ లో మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని,మిగతా ప్రాంతాల జోలికి వెళ్లడం లేదని ఆయన స్పష్టం చేశారు.అత్తాపూర్,హైదర్ గూడ,ఉప్పరపల్లి,రైతులు, నిర్వాసితుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు బుధవారం నరసింహారెడ్డిని కలిసి మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్,గాంధీ సరోవర్ ప్రాజెక్టులో తమకు న్యాయం చేయాలని విన్నవించారు.బఫర్ జోన్లో మాత్రమే తమ భూములను తీసుకోవాలని,భూమికి భూమి ఇవ్వాలని,మార్కెట్ విలువను అనుసరించి నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు.ఇందుకు స్పందించిన మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డి మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టులో ఎవరికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని,ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.మూసి నదిని పునరుజీవింప చేయడంతో పాటు పవిత్ర స్థలంగా అభివృద్ధి చేయడానికి, ప్రభుత్వం సమగ్రంగా ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు.మూసీనది నుంచి 50 మీటర్ల వరకు ఉన్న బఫర్ జోన్ లో మాత్రమే అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన చేస్తామని, మిగతా భూముల జోలికి వెళ్ళమని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలు అక్కర్లేదు అన్నారు.భూమి పరిహారం విషయంలో ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేయడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నిర్వాసితుల కమిటీ సభ్యులు గుమకొండ పెంటా రెడ్డి,మొంద్ర కొమురయ్య,మధు రాజు,తదితరులు ఎమ్మార్డీ సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.మూసీ నది నిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలని,ప్రాజెక్టు రూపకల్పనలో స్పష్టత ఉండాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డికి లేఖ రాశారు.ఎంపీ సూచనలు సలహాలను పరిగణలోకి తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డి స్పష్టం చేశారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్..



**నిజాంపేట,ఏప్రిల్15(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బత్తుల స్వప్న ఆధ్వర్యంలో కాంటాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.దీనికి మద్దతు ధర ఏగ్రేడ్ రూ.2389/-బి గ్రేడ్ ధర రూ.2369/- కేటాయించడం జరిగిందని,రైతులు కొనుగోలు కేంద్రాలకు దాన్యం తరలించేట ప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,ఏపీఎం అశోక్,సీసీలు వెంకటరా జ్యం, రవీందర్,అమృత,కార్యదర్శి స్రవంతి,కాంగ్రెస్ నాయకులు నాగరాజు, మధు,పరశురాములు,నీలం బాబు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నార్ణు

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ కృషితో పేదలకు సంక్షేమ పథకాలు..


మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు శ్రీపాల్ రెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



**మరిపెడ,ఏప్రిల్15(సూర్యరేఖ)** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు శ్రీపాల్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ కృషితో మంజురైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం ఆమె మరిపెడ మున్సిపాలిటీకి చెందిన లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ కృషితో పేదలకు సంక్షేమ పథకాలు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించటమే ప్రజా ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరుపేదలకు వరమని అన్నారు.అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద, మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం వైద్య ఖర్చులు చెల్లిస్తూ ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు .ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతతో తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ప్రజలను అన్ని సందర్భాలలో అదుకునేందుకు పథకాలను అందిస్తున్నదన్నారు.ఈ పథకం తన నిరంతర సేవల ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య భరోసాను ఇస్తున్నదని తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు లబ్ధిదారుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అజీజ్,అలువాల ఉపేందర్ ప్రజాపతి,చెన్నూరు మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..



**మందమర్రి,ఏప్రిల్15 (సూర్యరేఖ)** మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఈనెల 17న(శుక్రవారం )ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహి స్తున్న ట్టు సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.కీళ్లు,మోకాళ్ల నొప్పులు,బిపి,షుగర్,పక్షవాతం, అజీర్ణం, మలబద్ధకం అస్తమా,స్త్రీ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులకు (మాతారిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద హైదరాబాద్)ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో సింగరేణి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో ఉదయం10నుండి సాయంత్రం 6గంటల వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని,ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు,కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు..

కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** టాంకామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ)ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని కార్మిక,గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.మంచిర్యాలలోని తన నివాసంలో బుధవారం మీడియాతో సమావేశమై విదేశీ ఉద్యోగావకాశాలపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివేక్ వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .జర్మనీ వంటి దేశాల్లో భారీగా ఉద్యోగావకాశాలు ఉన్నాయని,ప్రతి సంవత్సరం సుమారు 5లక్షల ఉద్యోగాల అవసరం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతి ఏడాది 90వేల వీసాలు జారీ చేయడానికి ఆ దేశం ముందుకు వస్తోందన్నారు.తెలంగాణ యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఏటీసీల ద్వారా ప్రతి ఏడాది 25వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తున్నామని,ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ 4,000కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు.టాంకామ్ ద్వారా నాలుగు నెలల్లోనే జర్మన్ భాష శిక్షణ అందిస్తామని వెల్లడించారు.ప్రైవేటు ఏజెన్సీల మోసాలకు గురికాకుండా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించిన మంత్రి,విదేశాల్లో భారతీయులకు మంచి పేరు ఉందని చెప్పారు. అక్కడి చట్టాలను గౌరవిస్తూ కష్టపడి పనిచేసే స్వభావం భారతీయుల ప్రత్యేకత అని గుర్తుచేశారు. విదేశాల్లో నెలకు రూ 2లక్షలకు పైగా వేతనాలు పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు .కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని ,ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెందుతుందని పేర్కొన్నారు.స్థానిక నిరుద్యోగ యువత టాంకామ్ అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. అదనంగా, తెలంగాణ గిగ్ వర్కర్స్ యాక్ట్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని,అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు.

# చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం..







రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణశాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మందమర్రి,ఏప్రిల్15(సూర్యరేఖ)** జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య, మందమర్రి,క్యాతనపల్లి,చెన్నూర్ మున్సిపాలిటీల కమిషనర్లు రాజలింగు,మారుతి ప్రసాద్, మురళీకృష్ణ,సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణలతో కలిసి మందమర్రి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు,మురుగు కాలువల వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున ప్రజలకు అంతరాయం లేకుండా ప్రతి రోజు నీటిని సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మందమర్రి మండల కేంద్రంలోని నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ,ప్రభుత్వ ఐ.టి.ఐ.ప్రిన్సిపల్ దేవానంద్ లతో కలిసి సందర్శించారు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. టాంకామ్ ద్వారా విదేశాలలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, జర్మనీలో ప్రతి సంవత్సరం 5లక్షల ఉద్యోగుల అవసరం ఉందని,ప్రతి సంవత్సరం 90వేల వీసాలు జారీ చేసేందుకు ఆ దేశం ముందుకు వచ్చిందని తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అధునాతన సాంకేతిక కేంద్రాల(ఎ.టి.సి.)ద్వారా 25 వేల మంది యువతకు వివిధ కోర్సులలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ,ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 4వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని తెలిపారు.టామ్ కామ్ ద్వారా 4 నెలల్లో జర్మన్ భాష నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.విదేశాలలో ఉపాధి కొరకు ప్రైవేటు ఏజెన్సీల మాటలు నమ్మి మోసపోవద్దని,విదేశాల్లో భారతీయ యువతకు విస్తృతమైన అవకాశాలు న్నాయని,టాంకాం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిందని,టామ్ కామ్ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని తెలిపారు. ఇదే తరహాలో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య ఐ.టి.ఐ.ప్రిన్సిపల్ దేవానంద్ లతో కలిసి మందమర్రిలోని ఎ.టి.సి .సెంటర్ను సందర్శించారు. ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థలను మరింత అభివృద్ధి చేస్తూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి వివిధ వృత్తి విద్య కోర్సులలో శిక్షణ అందించి స్వయం ఉపాధి దిశగా నిరుద్యోగ యువతను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాలలో కల్పిస్తున్న ఉద్యోగ అవకాశా లను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం..

రామాలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ..

**మరిపెడ,ఏప్రిల్15(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాస్థానం (రామాలయం బంగ్లా)లో ఆంజనేయస్వామి నక్షత్రం (పూర్వభాద్ర నక్షత్రం)సందర్భంగా బుధవారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.ముందుగా ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టార్ ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు,విశేష పూజలు చేశారు.అనంతరం హనుమాన్ చాలీసా పారాయణ ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హనుమాన్ ఆశీస్సులు అందరిపై ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పాడిపంటలు పండి రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి,కోశాధికారి వుల్లి శ్రీనివాస రావు,బోనగిరి సత్యనారాయణ,కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి,ఉప్పల రాంబాబు,బుచ్చి రాములు,ఎర్రమల్ల వెంకన్న,బూరుగు దిలీప్,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వి.రాములు బాధ్యతల స్వీకరణ



**మంచిర్యాల,ఏప్రిల్15(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వి.రాములు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

## రానున్న మూడ్రోజులు పెరగనున్న ఉష్ణోగ్రతలు..ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు



**హైదరాబాద్,ఏప్రిల్15(సూర్యరేఖ)** తెలంగాణ వ్యాప్తంగా 43 డిగ్రీల కుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.రానున్న మూడు రోజులు ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశము ందని వాతావరణ శాఖ వెల్లడించింది.ఈ మూడ్రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి ఆదిలాబాద్,మహబూబ్ నగర్,నిజామాబాద్ పాటు ఖమ్మం ,మెదక్,మేడ్చల్ మల్కాజిగిరి,హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.ఆయా జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41నుంచి 44డిగ్రీల మేర నమోదయ్యే అవకాశముందని పేర్కొంది.ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్ తో పాటు నిజామాబాద్,ఖమ్మం, నారాయణపేట,జోగులాంబ గద్వాల జిల్లా ల్లో వడగాలులు వీచే అవకాశముందని,గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ పాటు నాగర్ కర్నూల్,వనపర్తి, నారాయణపేట,జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది.వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణశాఖ ఎల్ల హెచ్చరికలు జారీ చేసింది.

## కామారెడ్డి ఫార్మసీ అండ్ సర్జికల్స్ ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్



**కామారెడ్డి,ఏప్రిల్15(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ,హాస్పటల్ దగ్గర ఫార్మసీ,అండ్ సర్జికల్స్ బుధవారం కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కామారెడ్డి జిల్లా ప్రజలకు నాణ్యమైన మందులు అందించి ప్రజల మన్ననలు పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి అన్నారు.కామారెడ్డి ఫార్మసీ అండ్ సర్జికల్స్ యజమాన్యం మాట్లాడుతూ...24గంటలు షాపు అందుబాటులో ఉంటుందని,కామారెడ్డి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కామారెడ్డి జిల్లా ప్రజలకు తెలిపారు.పది సంవత్సరాలు పైగా అనుభవం గల మేనేజ్మెంట్ మరియు ఫార్మర్స్ ఇస్తలతో పర్యవేక్షణలో అన్ని రకాల మందులు మరియు సర్జికల్ ఐటమ్స్ హోల్సేల్ ధరలకే లభిస్తాయని వారు తెలిపారు.ఈ ఫార్మసీలో హోమ్ డెలివరీ సౌకర్యం ఉన్నదని ప్రదీప్ రెడ్డి,నిఖిల్,ప్రేమ్ చందు,అక్షయ్,నాని,లు సూచించారు.

## హామీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉత్తంకుమార్ రెడ్డి..

బిసి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి మల్లేశం



**కొల్చారం,ఏప్రిల్15 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా ఏడుపాయల చిన్న ఘనపూర్ ఆనకట్టకు సింగూర్ నుండి జీరో పాయింట్ త్రీ నీటి విడుదల కోసం మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రవీందర్ రెడ్డితో మాట్లాడి సింగల్ నీరు విడుదల చేసినందుకు వారికి కోనాపూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అనంతరం ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో సింగూరు నుండి నీళ్లు విడవడం జరిగిందని,సంతోషంతో రైతులు మంజీర నదిలో కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.చక్రాల సదాశివరెడ్డి ఎలకొండ మాణిక్యరెడ్డి,బండి మల్లేశం, కాదులూరు దేవరాజు,బొడ్డు దేవయ్య,కన్నారం సామెల్,మంగలి శీను,బండి రఘుపతి,బండి శీను, చిన్నల్లి వేణు,కన్నారం గంగయ్య,కన్నరం మహేందర్, మ్యాతరి సిద్దయ్య,అంతిగారి ఏసు,మహంకాళి చంద్రు, కోనాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

ట్రాక్టర్ సీజ్..

**చెన్నూర్,ఏప్రిల్15(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా భీమారం గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు.ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా భీమారం గ్రామంలోని కొత్తగూడెం చెరువు వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను అవడం ఎక్స్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనలో డ్రైవర్ గోసకుల జీవన్ (భీమారం గ్రామం నివాసి) మరియు ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా భీమారం ఎస్సై ఏ.రాజేందర్ మాట్లాడుతూ. ..అనుమతి లేకుండా ఇసుక తరలించడం చట్టరీత్యా నేరమని తెలిపారు.సరైన అనుమతి పత్రాలు పొందిన తర్వాతే ఇసుక రవాణా చేయాలని,లేకపోతే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఫలితాలలో సత్తా చాటిన విశ్వభారతి కళశాల విద్యార్థులు..

15ఆర్జైఎన్ 02-640007(జోన్ )




**రాజేంద్రనగర్,ఏప్రిల్15(సూర్యరేఖ)** ఇంటర్ ఫలితాలలో బండ్లగూడ సన్ సిటీలోని విశ్వభారతి కాలేజీ విద్యార్థులు తమ సత్తాచాటారని కళాశాల కరస్పాండెంట్ రాజ్ తెలిపారు. మంగళవారం కళాశాల వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ మొదటి,ద్వితీయ సంవత్సరం ఫలితాలలో తమ కళాశాల నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు.సిఇసిలో జి.విద్య492, సిహెచ్.పావని 485,కే.శ్రీను420,బి.సిరి ఉష415, ఎంపీసీలో కే.వైష్ణవి 410,రెండవ సంవత్సరం బైపిసిలో పర్వీన్ 944,లీలావతి 940,ఎంపీసీలో సిరి 974,కే.శిరీష947,సీఈసీలో కృష్ణవంశీ903 మార్కులు సాధించారని తెలిపారు.అనుభవ విజ్ఞులైన ఉపాధ్యాయుల చేత బోధన చేయించడం ద్వారా విశ్వభారతి జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లాతో పాటు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్పులు సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

## కుండ భానుచందర్ కు దళిత రత్న అవార్డు.



**మేడ్చల్,ఏప్రిల్15(సూర్యరేఖ)** మేడ్చల్ సర్కిల్ గుండ్ల పోచంపల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్ కు దళిత రత్న అవార్డు దక్కింది.డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో కుండ భానుచందర్ కు దళితరత్న అవార్డ్ ఎమ్మార్పీఎస్ కళామండలి అధ్యక్షులు ఎన్. వై.అశోక్ మాదిగ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కుండ భానుచందర్ మాట్లాడుతూ.. దళిత రత్న అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని,ఇందుకు సహకరించిన పెద్దలకు,దళితరత్న అవార్డు రావడానికి,నా సేవలను నా ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి నాకు అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు.తనకు సహరించిన పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దళిత రత్న అవార్డు తీసుకున్న తర్వాత నాపై బాధ్యత మరింత పెరిగిందని,దానికి అనుగుణంగా తప్పకుండా పని చేస్తానని ఉండ భానుచందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్ వై.అశోక్ మాదిగ, అంబేద్కర్ జగ్జీవన్ రావు ఉత్సవ కమిటీ మెంబర్ రాపగా అశోక్,ఎర్రోళ్ల శ్రీనివాస్,బాలకృష్ణ,బిక్షపతి, కుండ ప్రవీణ్,శివ,శివ కృష్ణ,బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టింటికి వెళ్లిన భార్య తిరిగి రావడం లేదని మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య..



**రాజేంద్రనగర్, ఏప్రిల్15( సూర్యరేఖ)** గొడవపడి పుట్టింటికి వెళ్లిన భార్య తిరిగి రావడంలేదని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని హసన్ నగర్ కు చెందిన సయ్యద్ గౌస్(35)గత 12 సంవత్సరాల క్రితం మహారాష్ట్రకు చెందిన మహిళను వివాహం చేసుకున్నాడు.కాగా ఇరువురి మధ్య గొడవ జరగడంతో భార్య తన తల్లి ఇంటికి వెళ్లి తిరిగి రాలేదు.దీంతో మనస్థాపం చెంది కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆత్మహత్య చేసుకున్నట్టుగా స్థానికులు తెలిపారు.సయ్యద్ గౌస్ తోపుడు బండిలో పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మాకుల జాతరలో భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరం ఏర్పాటు..

వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి



**మరిపెడ,ఏప్రిల్15(సూర్యరేఖ)** భక్తుల సౌకర్యార్థం మాకుల జాతరలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి తెలిపారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న మాకుల జాతరను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గుగులోత్ రవి పర్యవేక్షణలో ఈ శిబిరం కొనసాగుతోంది.ఈ సందర్భంగా డాక్టర్ గుగులోత్ రవి మాట్లాడుతూ...జాతరకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, ప్రమాదాలు సంభవించినా తక్షణమే వైద్య సాయం అందించేందుకు ఈ శిబిరాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు.భక్తులు అనారోగ్యానికి గురైతే ఆలస్యం చేయకుండా శిబిరంలోని వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి,డాక్టర్ కిరణ్ సాగర్, ఏఎన్ఎంలు నాగమణి,శ్రీదేవి,నర్సబాయి,ఆశా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో అత్యవసర మందులు,ప్రాథమిక చికిత్స పరికరాలు అందుబాటులో ఉంచినట్లు ఆరోగ్య సిబ్బంది వెల్లడించారు.

## మాకుల వెంకన్న పారువేటలో ధాన్యలక్ష్మి రా రైస్ మిల్ యజమాన్యం చల్లని మంచినీటి పంపిణీ..






**మరిపెడ,ఏప్రిల్15(సూర్యరేఖ)** మహిమాన్వితుడు శ్రీమాకుల వేంకటేశ్వం స్వామి జాతరకు తరలివచ్చిన అశేష భక్తులకు మరిపెడ పట్టణ కేంద్రానికి చెందిన ధాన్యలక్ష్మి రా రైస్ మిల్ యజమాని దారం నాగేశ్వరరావు,వసంతలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం చల్లని మంచినీటి పంపిణీ కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తులకు చల్లటి మంచినీరు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.మండుటెండలో జాతరకు వచ్చిన భక్తులకు చల్లని నీటిని పంపిణీ చేసిన దారం నాగేశ్వరరావు,వసంత లక్ష్మి దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో దారం శ్రీనివాస్, ఉప్పలయ్య,ప్రజా ప్రతినిధులు, నాయకులు,సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేట అంబేద్కర్ యువజన చైతన్య సంఘం అధ్యక్షులు చిట్కుల గిరి



**కొల్చారం,ఏప్రిల్15(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట నూతన యువజన చైతన్య సంఘం అంబేద్కర్ యువజన చైతన్య సంఘం రంగంపేట్ నూతన అధ్యక్షునిగా చిటుకుల గిరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యాయులుగా తలరీ మహేష్, ప్రధాన కార్యదర్శి తలారి వంశీకృష్ణ,కార్యదర్శి గామని పురుషోత్తం,కోశాధికారి తలారి రత్నయ్య, సలహాదారులు చిట్కుల గంగారం,బ్యాగరి సుధాకర్, మాదిగ ఎలేశం నిర్వహించడం జరిగిందని నూతన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చిటుకుల గిరి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గిరి మాట్లాడుతూ...అంబేద్కర్ చేసిన సేవల గురించి ప్రతినిత్యం అంబేద్కర్ ఆశయాలను నిర్వహిస్తామని అధ్యక్షులు చిట్కుల గిరి తెలిపారు . అంబేద్కర్ చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని ఆయన కొనియాడారు.

## కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు వరం..

రాష్ట్రకార్మికశాఖ మంత్రి వివేక్



**మందమర్రి,ఏప్రిల్15(సూర్యరేఖ)**రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కళ్యాణ లక్ష్మిషాది ముబారక్ పథకాలు పేదింటి ఆడపడుచులకు వరం అని,అర్హులైన ప్రతి ఒక్కరు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు.మండలంలోని 125మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను బుదవారం పట్టణంలోని ఎమ్మెల్యే మినీ క్యాంప్ కార్యాలయంలో ఆయన అందచేసి మాట్లాడారు.నిరుపేద కుటుంబాల యువతుల వివాహాల కోసం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు వారి కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందజేస్తాయన్నారు. నిరుపేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.నిరుపేద తల్లిదండ్రులకు భారం కాకూడదనేలక్ష్యంతో పేదింటి ఆడపడుచులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పనగంటి సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజ్యలింగు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

## నేడు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభ..



**నిజాంపేట,ఏప్రిల్15(సూర్యరేఖ)**ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రో జుల కార్యాచరణలో భాగం గా మండలస్థాయి సమావే శాన్ని నిర్వహి స్తున్నట్టు ఎంపీడీఓ రాజిరెడ్డి తెలిపారు.నిజాంపేట మండలంలోని రైతు వేదికలో నేడు బుధవారం ఉదయం 9గంటలకు నిర్వహించే మండలస్థాయి సమావే శంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, తెలిపారు.ఈ సందర్భంగా అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు,సకాలంలో హాజరై విజయవంతం చేయగలరని కోరారు.

## రావోజి తండ అంగన్వాడీలో పోషణా అవగాహన..


చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి--

పోషణా పఖ్వాడ నిర్వహణ తల్లి పిల్లలకు పోషకాహారంపై అవగాహన..



**కారేపల్లి,ఏప్రిల్15(సూర్యరేఖ)** మండల పరదిలోని రావోజి తండ గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో పోషణా పఖ్వాడ కార్య క్రమం ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా చిన్నారుల ఎదుగుద లలో ముఖ్యమైన మైలురాళ్లపై అవగాహన కల్పించారు .ముఖ్యంగా చిరుధాన్యాల్లో లభించే ప్రోటీన్లు,విటమిన్లు,ఖనిజాల ప్రాధాన్యతను వివరించారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవాలో తల్లులకు సూచనలు ఇచ్చారు.గర్భిణీలు మరియు బాలింతలు అంగన్వాడీ కేంద్రంలోనే భోజనం చేయాలని సూచించడంతో పాటు,టేక్ హోమ్ రేషన్ ద్వారా అందించే బాలామృతం పిల్లలకు తప్పనిసరిగా అందించాలని, అందులోని పోషక గుణాల గురించి వివరించారు.అదనంగా "వెల్ బేబీ షో"నిర్వహించి, వయసుకు తగ్గ ఎత్తు,బరువు కలిగి ఆరోగ్యంగా ఉన్న పిల్లలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.భూక్యబాలు,వార్డ్ మెంబర్ బుజ్జి,సెక్టార్ సూపర్వైజర్ పి.మాలతి కుమారి, జిపి సెక్రెటరీ కె.అనిల్ కుమార్,ఆశా కార్యకర్త సుజాత, అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, బిందు,సరోజతో పాటు తల్లులు,గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## వికలాంగులకు స్కూటీ అందజేత..



**సింగరేణి,ఏప్రిల్15( సూర్యరేఖ)** వికలాంగుడు బానోతు భీముడుకి వికలాంగుల సహాయ పరికరంగా స్కూటీని శాసన సభ్యులు రాందాస్ నాయక్, మంత్రిసీతక్కల ఆదేశాలతో పంపిణీ చేయడం జరిగింది.వారికి ధరవత్,హేమలత బాలాజీ,సర్పంచ్ పొలంపల్లి,లు కృతజ్ఞతలు తెలిపారు.సమాజంలోని బలహీన వర్గాల అభివృద్ధికి వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, మరెంతో మందికి ఉపయోగపడాలని ఆకాంక్షించా రు.

# రామాయంపేటలో పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

**1985-86 పదవ తరగతి బ్యాచ్ గురువులకు సన్మానాలు పాదాభివందనాలు..**

**పూర్వ మిత్రుల ఆట పాట పరిచయాలు.. పేద మిత్రులు ఆదుకుంటామంటూ తీర్మానాలు..**





**రామాయంపేట,ఏప్రిల్15(సూర్యరేఖ)** నిజాంపేట మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్ లో 1985-86 పదవతరగతి బ్యాచ్ కి చెందిన 46 మంది విద్యార్థులు ఒకే వేదికపై వారి ఆవ భావాలు పంచుకున్నారు.గత స్మృతులు 40 ఏళ్ల జీవిత విశేషాలను అందరూ ఒకే వేదికపైకి వచ్చి ఒకరికొకరు గత స్మృతులను నెమరు వేసుకున్నారు .అప్పుడు చదువు చెప్పిన గురువులు మల్లయ్య, జనార్దన్ రెడ్డి బాలయ్య,తిరుమల్ రావు, ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించి పాదాభివందనం చేసి జ్ఞాపికలను సమర్పించి అభినందించారు. అనంతరం పూర్వవిద్యార్థులు ఒక్కొక్కరుగా స్టేజి పైకి వచ్చి తమ జీవిత విశేషాలను తెలిపారు.అనంతరం విందును ఆరగించి ఇక వారి ఆటపాటలు మొదలుపెట్టారు.అప్పటి మా మిత్రురాలు కూడా కౌసల్య,పద్మ,వెంకటలక్ష్మి,లక్ష్మి కళలు కూడా మాతో పాటు స్టెప్పులేశారు.40 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుందరం కలుసుకోవడం ఆనందంగా ఉందని మాలో కొంతమంది విద్యార్థులు మంజీర సుధాకర్,కట్ట ప్రభాకర్,కరికే. విద్యాసాగర్,ఎం. ప్రభాకర్,బాలయ్య బ్రహ్మచారి, నాగయ్య, నాగగౌడ్, భూపాల్ రెడ్డి,లక్ష్మణ్,కౌసల్య, దయాకర్, రాములు, రామచంద్రం, మల్లేశం తదితరులు వేదికపై తెలిపారు. పూర్వవిద్యార్థులు కొంతమంది తమ సంతోషాన్ని వెలగకుతూ ఆనంద భాష్పాలను రాల్చారు.ఇంతకు ఈ వేదికపై ఉన్న మనమేనా అంటూ ఒకరికొకరు సంభాషించుకోవడం కనిపించింది. ఇంత ప్రేమ మా లోకంలో ఉన్న 40 సంవత్సరాలుగా మనం ఎక్కడున్నామో తెలియకుండా ఉన్నాం..అంటూ గత అవ భావాలను ఒకరికి ఒకరు చెప్పుకుంటూ పంచుకున్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్



అంబేద్కర్ ఆదర్శనీయుడు..

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఆ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,ఏప్రిల్15(సూర్యరేఖ)** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శనీయుడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఆ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు గోదా పాండుయాదవ్ ఆధ్వర్యంలో పల్లె చెరువు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని తోకుల శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు.రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన సేవలు అపారమని తెలిపారు.ప్రపంచ దేశాల నుండి ఉత్తమ అంశాలను స్వీకరించి భారత రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్పదనమన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛ, సమానత్వం,న్యాయం అందరికీ చేరేలా చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు,రచనలు ప్రతి తరానికి మార్గదర్శకమని అన్నారు.రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమాన హక్కులు లభించాయని, సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం నెలకొనేలా అంబేద్కర్ కృషి చేశారని చెప్పారు.పారిశుద్ధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారి శ్రమ మరువలేనిదన్నారు. అలాగే కార్మికుల సేవలను కొనియాడారు.వారిని గౌరవప్రదంగా పార్టీ నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు జవాన్ శేఖర్,కార్మికులు, బిజెపి సీనియర్ నాయకులు రావుల భాస్కర్,డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్,కృష్ణ, సంతూ గౌడ్,సిహెచ్ వెంకటరమణ గుప్తా,బబ్లు,బి.నరసింహ,మజర్,సురేష్,శంకర్ రెడ్డి,రామారావు,శేఖర్,పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు తీర్చడమే నా ప్రధాన ధ్యేయం..

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం,ఏప్రిల్15(సూర్యరేఖ)** రైతుల పంటలు కాపాడడమే మా ధ్యేయమని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు.మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ఘన్పూర్ ఆయకట్టుకు నీటి విడుదల విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ...రెండు రోజుల క్రితం ప్రభుత్వం ఒక ఆర్డర్ ఇస్తూ మంజీరా బ్యారేజ్ నుంచి నీరు విడుదల చేయడం జరిగింది.గత 15-20 రోజుల క్రితం నీరు విడుదల చేసి ఉంటే దాదాపు 20వేల ఎకరాల పంట కాపాడుకునే వాళ్ళం..ప్రభుత్వం ఎందుకు మొండి పట్టు పట్టిందో..ఎవరైనా రాజకీయం చేశారో మాకైతే తెలియదు అని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు.నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యురాలిగా ఘనపూర్ ఆనకట్ట కింద సాగు చేసిన పంటలు ఎండిపోతుండడంతో అసెంబ్లీలో మాట్లాడడం జరిగింది అన్నారు.అలాగే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ,వేం నరేందర్ రెడ్డిని,నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన తర్వాత మంజీరా బ్యారేజ్ నుంచి ఘన్పూర్ ఆనకట్టకు నీటిని విడుదల చేయడం జరిగింద న్నారు.ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.99 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరోగ్యారంటీలు..420 హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు.ఈ ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిందన్నారు.రైతులు,మహిళలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడే బాగుండేదని అంటున్నారని,మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీయే నని,కెసిఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రవితేజరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,ముత్యంగారి సంతోష్ మేఘమాల, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్,నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,అరిగే రమేష్ కుమార్,సహకార సంఘం అధ్యక్షులు మనోహర్,సర్పంచులు వినోద్,మోత్కు నిర్మల మల్లేశం,యోహన్,స్వామి,గీతా రమేష్, కొరబోయిన లక్ష్మీపెంటయ్య,నాయకులు వేమారెడ్డి, గౌరీ శంకర్,సిద్ధిరాములు,జంగిటి పోచయ్య, మహేష్, ధనరాజ్,మాజీ సర్పంచులు గోదావరి, యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

డోర్నకల్ మాజీ ఎమ్మెల్యేడిఎస్ రెడ్యానాయక్





**మరిపెడ,ఏప్రిల్15(సూర్యరేఖ)** మాకుల వేంకటేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఆకాంక్షించారు.మాకుల వేంకటేశ్వరుని పారువేట (జాతర) సందర్భంగా బుధవారం ఆయన వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు అర్చకులు సాదరంగా ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ...మాకుల వేంకటేశ్వరుడి దయతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంవృద్ధిగా పండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి,బోడ భాస్కర్,సత్యవతి యుగంధర్,సర్పంచ్ అయూబ్ పాషా,మాజీ కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు,నాయకులు ఉప్పల సతీష్,ఎడెల్లి ఉప్పలయ్య ,వెంకట్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## థలసేమియా రోగులకు రక్తదానం చేయండి..ప్రాణ దాతలు కండి



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్15(సూర్యరేఖ)** లంగర్ హౌజ్ డివిజన్ పరిధిలోని హరిదాసు పుర ప్రాంతంలో గల కమ్యూనిటీ హాల యందు తలసేమియా,సికిల్ సెల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ అలీమ్ బేగ్ పర్యవేక్షణలో కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ,లంగర్ హౌజ్ డివిజన్ యువజన నాయకుడు బోగి సాయికిరణ్ ఆధ్వర్యంలో తలసేమియా రోగుల కోసమై రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉస్మాన్ హలహాజరి,అతిధిగా ఖైరతాబాద్ (హైదరాబాద్ సెంట్రల్)జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి వి.లక్ష్మణ్,లు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. .తలసేమియా రోగులు రక్తహీనత,హిమోగ్లోబిన్ లోపం వల్ల కలిగే తీవ్రమైన అలసట,నీరసం,ఆయాసం,గుండె దడ,క్రమరహిత గుండెచప్పుడు, చర్మం పాలిపోవడం వంటి సమస్యలతో బాధపడుతుంటారని పేర్కొన్నారు.శరీరంలో ఇనుము అధికంగా ఉండటం,రక్తహీనత చికిత్స కోసం క్రమం తప్పకుండా రక్త మార్పిడుల వల్ల ఇది సంభవిస్తుందని,దీనికి చికిత్స చేయకపోతే గుండె,కాలేయం,హార్మోన్ల స్థాయిలలో సమస్యలకు కారణం కావచ్చున్నారు.కొంతమందికి ఎదుగుదల ఆలస్యం కావడం, ఎముకలు బలహీనంగా,పెళుసుగా ఉండటం వంటి సమస్యలు తలెత్తుతాయని,వారికీ సకాలంలో రక్త మార్పిడి చేయకపోతే ప్రాణానికే ప్రమాదమని సూచించారు.ఈ రక్త దాన శిభిరంలో 50మంది రక్త దానం చేసారని పేర్కొన్నారు.

## ఎలక్ట్రికల్ జేఈగా పదోన్నతి పొందిన రమేష్ కు ఘన సన్మానం..




**మందమర్రి,ఏప్రిల్15( సూర్యరేఖ)** ఏరియాలోని 131/11 కెవి సబ్ స్టేషన్ లో ఎలక్ట్రికల్ ఫోర్మాన్ గా విధిని నిర్వహిస్తున్న బొంకురి రమేష్ ను తోటి అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. బుధవారం సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సబ్ స్టేషన్ లో ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన రమేష్ ను ఘనంగా సన్మానించారు.సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఆయన ఎలక్ట్రికల్ జేఈగా పదోన్నతి పొంది ఏరియాలోని కేకే ఓసిలో బదిలీపై వెళ్లనుండగా అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది మాట్లాడుతూ...ఎలక్ట్రికల్ చేయగా సమర్థవంతంగా విధులు నిర్వహించి భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొంది సింగరేణి సంస్థకు ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జెఈ వి.హరికృష్ణ,ఫోర్ మెన్లు ఎం.వెంకటేశ్వర్లు,బి. రమేష్,బి.వెంకటస్వామి,ఎం.రమేష్,ఎలక్ట్రిషన్లుఓ. రాజమల్లు, ఏ.రాజేశం, ఎం.శ్రీనివాస్, రాజన్న శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ నీటి సమస్య కొలిక్కి..

హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల పర్యటన

ఘనపూర్ నుండి మేడ్చల్ వరకు ఉన్న లోపాల

పరిశీలన మేడ్చల్ కు నీటిని సరఫరకు

అధికారుల గ్రీన్ సిగ్నల్..హర్షం వ్యక్త చేసిన మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్

**మేడ్చల్,ఏప్రిల్15(సూర్య రేఖ )** మేడ్చల్ లో నెలకొన్న మంచినీటి సమస్య ఒక కొలిక్కి వస్తుంది.ఇటీవల హెచ్ఎం డబ్ల్యూఎస్ అధికారులు మేడ్చల్ లో పర్యటించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.ఘనపూర్ పంప్ హౌస్ నుండి మేడ్చల్ వరకు సమస్య ఎక్కడుంది అనే విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు. మేడ్చల్ జనాభాకు సరిపడా నీరు సరఫరాకు గ్రీన్ సిగ్నల్.. మేడ్చల్ జనాభాకు సరిపడా మిషన్ భగీరథ నీటి సరఫరాకు హెచ్ఎం డబ్ల్యూఎస్ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.ప్రస్తుతం మేడ్చల్ జనాభా ప్రతిపాదికన 7.5ఎంఎల్ డి మిషన్ భగీరథ నీరు అవసరం కాగా గత ఆరు నెలల నుండి 1.5 నుంచి 3ఎంఎల్ డి నీరు సరఫరా కావడం వల్ల మేడ్చల్ పట్టణంలోని ఓవరేడ్ ట్యాంకులు నిండడానికి 5నుంచి 6రోజులు పట్టడం వల్ల మేడ్చల్ పట్టణవాసులు తీవ్ర మంచినీటి ఎద్దడిని ఎదుర్కొన్నారు.కొన్ని ప్రాంతాలలో రోజుల తరబడి కుల్లాయి నుంచి నీరు రాకపోవడం వల్ల వేల రూపాయలు ఖర్చుపెట్టి ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకొని వాడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. మేడ్చల్ లో నెలకొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని మేడ్చల్



మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ అధికారుల చుట్టూ తిరిగి నీటి సమస్య పరిష్కారాన్ని ఒక కొలిక్కి తీసుకొచ్చారు.మొదట మేడ్చల్ లో నెలకొన్న నీటి సమస్యను హెచ్ఎం డబ్ల్యూఎస్ కమీషనర్ అశోక్ రెడ్డి దృష్టికి, అక్కడినుండి అక్కడి నుండి సీఎంసి కమిషనర్ దృష్టి,ఈడి దృష్టికి,సిజెఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం తీవ్ర స్థాయిలో కృషి చేశారు. చివరకు అధికారులు మేడ్చల్ కు వచ్చి పరిస్థితిని




సమీక్షించేలా వైస్ ఛైర్మన్ చీర్ల రమేష్ ప్రయత్నించారు.మేడ్చల్ కు సరిపడా మిషన్ భగీరథ మీరు సరఫరా అయ్యేలా కృషి చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజల కోసం పనిచేస్తా.. భవిష్యత్తులో కూడా ప్రజల కోసం పనిచేస్తానని మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ తెలిపారు.మేడ్చల్ పట్టణానికి సరిపడా మిషన్ భగీరథ నీటి సరఫరాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చీర్ల రమేష్ తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి..

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కొల్చారం,ఏప్రిల్15(సూర్యరేఖ)** ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు అదనంగా లక్ష రూపాయలను వెంటనే ఇవ్వాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మెదక్ జిల్లాలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో రఫీకున్నిసా అధ్యక్షతన జరిగిన సమావేశంలో 51 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బుధవారం మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...మొదటి విడతలో నర్సాపూర్ నియోజకవర్గానికి 3500ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు.నియోజకవర్గానిక 851 ఇల్లు మంజూరు కాగా,కొల్చారం మండలానికి51 ఇల్లు మంజూరు అయినట్లు తెలిపారు.ఇంకా అర్హత ఉండి ఇల్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్న వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు ఇల్లు మంజూరు పత్రాలను ఎంపీడీవో రఫీకున్నిసా, హౌసింగ్ డీఈ ప్రభు,హౌసింగ్ ఏఈ సుష్మ,ఆయా గ్రామాల సర్పంచ్ లతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు




రవితేజరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,ముత్యంగారి సంతోష్ మేఘమాల,మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్,నరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,అరిగే రమేష్ కుమార్,సహకార సంఘం అధ్యక్షులు మనోహర్, సర్పంచులు వినోద్,మోత్కు నిర్మల మల్లేశం, యోహన్,స్వామి,గీతా రమేష్,కొరబోయిన లక్ష్మీ పెంటయ్య,నాయకులు వేమారెడ్డి,గౌరీ శంకర్, సిద్ధిరాములు,జంగిటి పోచయ్య,మహేష్,ధనరాజ్, మాజీ సర్పంచులు గోదావరి,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాల కోసం ప్రతిజ్ఞడట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల మానవహారం..

'అరైవ్అలైవ్"సందేశండరోడ్డు భద్రతకు రామాయంపేటలో విద్యార్థుల ఘన సంకల్పం..

**రామాయంపేట,ఏప్రిల్15(సూర్యరేఖ)** ప్రాణం అమూల్యండఒక్క నిర్లక్ష్యం జీవితాన్ని చీకట్లోకి నెడుతుందనే సత్యాన్ని గుండెల్లో నాటేలా రామాయంపేట వీధులు బుధవారం స్పందించాయి. ట్రాఫిక్ నిబంధనల పట్ల నిర్లక్ష్యం ఎంతటి విషాదాలకు దారితీస్తుందో చెబుతూ,విద్యార్థుల కంఠాల్లో వినిపించిన ప్రతిజ్ఞలు,చేతులు కలిపి నిలిచిన మానవహారం ప్రతి ఒక్కరి మనసును కదిలించింది. రామాయంపేట మండల కేంద్రంలో ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "అరైవ్అలైవ్" కార్యక్రమం అవగాహనకు కొత్త అర్థం ఇచ్చింది.సీఐ వెంకట్ రాజగౌడ్,ఎస్సై బాలరాజు,ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు చురుకుగా పాల్గొన్నారు.కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైన ఈ అవగాహన యాత్ర,రోడ్ల మీదుగా సిద్దిపేట చౌరస్తా వరకు సాగింది.చేతుల్లో ప్లకార్డులు, పెదవులపై నినాదాలతో విద్యార్థినులు ర్యాలీగా ముందుకు కదిలారు."హెల్మెట్ ధరించండి","సిగ్నల్స్ పాటించండి","జీవితం మీ చేతుల్లోనే ఉంది"వంటి సందేశాలు ప్రతి ఒక్కరిని ఆలోచనలో ముంచేశాయి. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన మానవహారం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వందలాది విద్యార్థులు చేతులు కలిపి నిలబడిన ఆ క్షణం,రోడ్డు భద్రత కోసం సమాజం మొత్తం ఒకటిగా నిలవాల్సిన అవసరాన్ని స్పష్టంగా ప్రతిబింబించింది.అనంతరం ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటిస్తామంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సీఐ వెంకట్ రాజగౌడ్ మాట్లాడుతూ..."ట్రాఫిక్ నిబంధనలు పాటించడం కేవలం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు,కుటుంబాల భద్రతకు కూడా కీలకం" అని తెలిపారు.విద్యార్థులు తమతో పాటు తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన






కల్పించాలని సూచించారు.ఎస్సై బాలరాజు,ఎస్సై నరేష్ రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను ఉదాహరణలతో వివరించి,నిర్లక్ష్యం ఎంతటి విషాదాలకు దారితీస్తుందో చాటి చెప్పారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొని,విద్యార్థులను ప్రోత్సహించారు.ప్రతి రోజు రోడ్లపై జరిగే ప్రమాదాల మధ్య,రామాయంపేటలో వినిపించిన ఈ అవగాహన స్వరండప్రాణాలను కాపాడే మార్గంగా మారాలని అందరూ ఆకాంక్షించారు.

## సూర్యతేజ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ ఉప్పల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చలివేంద్రం,మజ్జిక పంపిణీ..



**మరిపెడ,ఏప్రిల్15(సూర్యరేఖ)**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం,కోరిన కోరికలు తీర్చే శ్రీమాకుల వేంకటేశ్వరస్వామి పారువేట (జాతర)కు తరలివచ్చిన అశేష భక్తులకు మరిపెడ పట్టణ కేంద్రానికి చెందిన సూర్యతేజ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ ఉప్పల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మజ్జిక పంపిణీ, చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మానవసేవే మాధవసేవ అని అన్నారు. మండుటెండల్లో జాతరకు వచ్చే భక్తులకు మజ్జిక,చల్లని మంచినీటిని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ఎండల తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో భక్తుల దాహార్తిని తీర్చడానికి జాతరలో చలివేంద్రం,మజ్జిక పంపిణీ కార్యక్రమం చేపట్టిన ఉప్పల కృష్ణమూర్తిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ధారావత్ సురేష్,సోమన్న,కౌన్సిలర్లు,నాయకులు,భక్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిర్రకుంట మాజీ సర్పంచ్ కొమురయ్యకు నివాళులు అర్పించిన వివేక్



**మందమర్రి,ఏప్రిల్15(సూర్యరేఖ)** మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓడ్నల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,చిర్రకుంట గ్రామంలోని బుధవారం నిర్వహించిన కొమురయ్య దశదిన కర్మ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక,మైనింగ్,ఉపాధి కల్పన శాఖ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై,కొమురయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి కోసం కొమురయ్య చేసిన సేవలను స్మరించుకున్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా కొమురయ్య పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. కొమురయ్య మరణం చిర్రకుంట గ్రామానికి తీరని లోటు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు గందె రాంచందర్, పలువురు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొని,కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## అడిషనల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జేఏసీ నాయకులు



**మంచిర్యాల,ఏప్రిల్15(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వడల రాములు గారిని తెలంగాణ జేఏసీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి,జిల్లా అభివృద్ధికి తమ సహకారం అందిస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి,సెక్రటరీ జనరల్ వనజ, బొడ్డు శ్రావణ్ కుమార్,శ్రీనివాసరావు దేశ్పాండే, వేణుగోపాల్,గంగాధర్,రవి,సంజీవ్,పొన్నా మల్లయ్య, శ్రీపతి బాబురావు,రామ్ కుమార్,తిరుపతి,నాగుల గోపాల్,అజయ్,ప్రశాంత్, పద్మజ, ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు,లు అందుకున్న రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల దళిత నాయకులు







**రాజేంద్రనగర్,ఏప్రిల్15(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహనీయులు డా.బాబు జగ్జీవన్ రామ్,డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రవీంద్రభారతిలో మంగళవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. జయంతి ఉత్సవాలలో పలువురికి దళిత రత్న అవార్డులను ఇచ్చి సన్మానించారు.రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల నుంచి దళిత రత్న అవార్డులు అందుకున్న వారిలో గుమ్మడి కుమార్,పామైన ప్రవీణ్ కుమార్, కె.అంతయ్య,బచ్చల రాజు,అవునూరి బాబురావు, జాలిగం రాజ్ కుమార్,సన్న జగన్, చేగూరి అనిల్ బాబు,కె.నర్సింగ్ రావు,లు సమాజ సేవలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక "దళిత రత్న"అవార్డులను ప్రదానం చేసింది.వీరిని రాజేంద్రనగర్ కు చెందిన దళిత నాయకులు వనం నర్సింహ్మా మాదిగ,పి.జీవన్ దాస్,ఎడ్లకాడి సూర్యం,లు అభినందించారు. అవార్డు అందుకున్న అనంతరం పలువురు మాట్లాడుతూ...ఈ గౌరవం తమకే కాకుండా సమాజానిక కృషికి దక్కిన గుర్తింపని తెలిపారు. ఈ అవార్డు,లు తమ పేర్లు ప్రతిపాదించిన జయంతి ఉత్సవాల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి ఇది ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# డిహెచ్ పిఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్, డిహెచ్ పిఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి**

**డి.హెచ్.పి.ఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**మరిపెడ,ఏప్రిల్15(సూర్యరేఖ)** ఈ నెల17,18వ తేదీలలో వరంగల్‌లోని పోచమ్మ మైదానంలోని అబ్బాస్ ఫంక్షన్ హాల్‌లో దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పిఎస్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న డిహెచ్ పిఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్,డిహెచ్ పిఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి పిలుపునిచ్చారు.బుధవారం వారు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని కార్గిల్ సెంటర్ లో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దళితులు సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్యాయాలకు గురవుతున్నారని తెలిపారు.భూహక్కులు,విద్య, ఉపాధి, గృహవసతి,భద్రత,గౌరవప్రదమైన జీవనం వంటి మౌలిక హక్కులు పూర్తిగా అమలు కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దళితులపై జరుగుతున్న దాడులు, వివక్ష ,అణచివేతలను అరికట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలని, రాజ్యాంగ హామీలను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళిత యువతను చైతన్యపరచి,సంఘటిత శక్తిగా మార్చడం ద్వారా సామాజిక న్యాయం సాధించడమే ఈ రాష్ట్ర మహాసభల ప్రధాన లక్ష్యమని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలు,




ముఖ్యంగా దళితులు,యువత, కార్మికులు ,విద్యార్థు లు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జగన్,గణేష్, రాములు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలశాఖ మంత్రి,క్రీడలశాఖ చైర్మన్,లను కలిసిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ ఇంద్రసేనారెడ్డి

**అందోల్,ఏప్రిల్15 (సూర్యరేఖ)** హైదరాబాద్ లోని మంత్రుల ప్రభుత్వ నివాసంలో తెలంగాణ క్రీడలశాఖ మంత్రి వాకిట శ్రీహరి,స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి,లను తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ ఇంద్రసేనారెడ్డి



మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో క్రీడా ప్రాంగణాలు మంజూరు చేయాలని మెమోరాండం సమర్పించడం జరిగింది

## మాకుల జాతరలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ,చల్లని నీళ్లు పంపిణీ

**మరిపెడ,ఏప్రిల్15(సూర్యరేఖ)** మాకుల శ్రీవెంకటేశ్వరస్వామి జాతర సందర్భంగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ తరపున స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ బంజారాహిల్స్ సేల్స్ మేనేజర్ బాషీపంగు మధుసూదన్ ఆధ్వర్యంలో ఉచిత




మజ్జిగ,చల్లని నీళ్ల పంపిణీ కేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ..భక్తుల దాహార్తిని తీర్చడానికి జాతరలో ఉచిత మజ్జిగ,చల్లని నీళ్ల పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ అడ్వైజర్స్ ఏడెల్లి పరశురాములు,మాదారపు మల్లేష్,పడుదల ఉషశ్రీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎంపీ కడియం కావ్యను మర్యాదపూర్వకంగా కలిసిన సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్..

**వరంగల్, ఏప్రిల్15 (సూర్యరేఖ)** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యను ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం జరిగిన ఈ సమావేశంలో సామాజిక సేవా కార్యక్రమాలు ,ప్రజా సమస్యలు ,అభివృద్ధి



అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం.ఈ సందర్భంగా గట్టు ప్రశాంత్,తాను చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి ఎంపీకి వివరించారు.ప్రజల సంక్షేమం కోసం కొనసాగిస్తున్న పలు కార్యక్రమాలకు సహకారం అందించాలని ఆయన కోరారు.ఎంపీ కడియం కావ్య స్పందిస్తూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను అభినందిస్తూ,ఇలాంటి కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ భేటీ సానుకూల వాతావరణంలో సాగి, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు దారి తీసేలా మారాలని ఆశాభావం వ్యక్తమైంది.

## యర్రవల్లి బాలనర్సింహాకు దళిత రత్న అవార్డు..

**మేడ్చల్,ఏప్రిల్15(సూర్యరేఖ)** మేడ్చల్ జిల్లా యువసేన ఉపాధ్యక్షులు యర్రవల్లి బాలనర్సింహాకు జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై. అశోక్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బాలనర్సింహా మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో తన సేవలను గుర్తించి దళిత రత్న



అవార్డు ఇచ్చినందుకుగాను ప్రతి ఒక్కరికి కృతజ్ఞత అభినందనలు తెలియజేసు_ న్నానని అన్నారు. ఉద్యమ నాయకులు ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం విశేషంగా కృషి చేశామని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగ జాతి కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు.

## బెల్లంపల్లి వాసి ఎనగందుల శివాజీకి 'దళిత రత్న' అవార్డు..



**బెల్లంపల్లి,ఏప్రిల్15(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఎనగందుల శివాజీకి ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల కో-చైర్మన్ డి.సుదర్శన్ బాబు,దండు సురేందర్,చిలుక రాజనర్సు చేతుల మీదుగా శివాజీ అవార్డు స్వీకరించి ఘన సన్మానం అందుకున్నారు.అనంతరం ఎనగందుల శివాజీ మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ పురస్కారం అందుకోవడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు.ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని,దళిత బహుజన సమాజ సేవలో మరింత చురుకుగా పనిచేస్తానని అన్నారు.తనను గుర్తించి ఈ గౌరవాన్ని అందించిన నిర్వాహకులకు, తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా మోర్చా ఆధ్వర్యంలో నారీశక్తి వందన్ ర్యాలీ..






**మంచిర్యాల, ఏప్రిల్ 15(సూర్యరేఖ)** మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు మద్దతుగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం భారీగా "నారీ శక్తి వందన్ ర్యాలీ"నిర్వహించారు. సి.ఎం.ఆర్ చౌరస్తా నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై,ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రవేశపెట్టడం ప్రధాని నరేంద్రమోడీ సంకల్పానికి నిదర్శనమని అన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టిస్తోందని,అనవసర సాకులతో మహిళలను అవమానప రుస్తోందని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల కు అన్ని రంగాల్లో ప్రాధాన్యం పెరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా మహిళా మోర్చా తరపున ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యురాలు అమరాజుల శ్రీదేవి,జిల్లా ఉపాధ్యక్షులు జోగుల శ్రీదేవి,కార్పొరేటర్ బొట్ల అనిత,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనగందుల కృష్ణమూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటకృష్ణ,జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్,పచ్చస్వప్న రాణి,నల్లుల సంగీత,స్వాతి, పాకాల శ్రీలత,కార్పొరేటర్ అభ్యర్థులు కాదాసు అనూష,కోయడ పద్మ, జిట్టావేణిరేణుక ,భైరం లక్ష్మీ, బొంగోని శిరీష,దాసరి పద్మ,తుమ్మేటి సరిత,కౌన్సిలర్ అభ్యర్థి తోట పద్మ,మేధరి లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.



# కారా డైరెక్టర్ షాకింగ్ కామెంట్స్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కారా'. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో ధనుష్ 'కరసామి' అనే పత్తి రైతు పాత్రలో కనిపించబోతున్నారు. ఇందులో ధనుష్ సరసన 'ప్రేమలు' బ్యూటీ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న డైరెక్టర్ మరిన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నీ దగ్గర ఏదైనా ఆసక్తికరమైన కథ ఉండి, నాకు వినిపించాలనుకుంటే.. నేను వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒకవేళ నువ్వు నాతో కలిసి పనిచేయాలనుకుంటే, మనం ఒప్పందం కుదుర్చుకుని వెంటనే నిర్మాణాన్ని ప్రారంభిద్దాం అని ధనుష్ ఒకసారి నాతో అన్నారు. తర్వాత 2024లో ఈ సినిమా కథ నేను ఆయనకు వినిపించాను. మేము 2025లోనే చిత్రీకరణ స్టార్ట్ చేసినప్పటికీ కథా రచన (స్క్రిప్ట్) కోసం మాత్రం చాలా సమయం తీసుకున్నాము. దాదాపు 9 నెలల సమయం పట్టింది. అంతే కాకుండా స్క్రిప్ట్ పని పూర్తిగా కంప్లీట్ అయ్యేవరకు అగ్రిమెంట్ చేసుకోకూడదు అని ముందుగానే మేము నిర్ణయించుకున్నాము. ఎందుకంటే ఈ రోజుల్లో, ప్రేక్షకులను మెప్పించడానికి కేవలం ఒక మంచి సినిమా తీస్తే సరిపోదు. మనం వారి అంచనాలను మించిపోయేలా రాణించాల్సి ఉంటుంది.. పూర్తిగా ఈ కథ పనులు పూర్తయ్యాకే దీనిపై అగ్రిమెంట్ చేసుకున్నాము' అని చెప్పుకొచ్చారు.




# శ్రీనివాస మంగాపురం టీజర్ అప్‌డేట్

సూపర్ స్టార్ కృష్ణ ఫ్యామిలీ నుంచి మూడో తరంగా ఇండస్ట్రీ ఎంట్రీకి సిద్ధం అయ్యాడు దివంగత రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని. 'శ్రీనివాస మంగాపురం' అనే క్రేజీ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి లేటెస్ట్‌గా సాలిడ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇందులో నుంచి టీజర్ రాబోతుందని తెలుపుతూ.. 'నిష్కల్మషత్వంలో పాతుకుపోయిన రెండు హృదయాలు.. తీవ్రతతో నిండిన ఒక గాథ.. శ్రీనివాస మంగాపురం టీజర్ రేపు సాయంత్రం 6 గంటలకు విడుదల కాబోతున్నది.. ఆ ప్రపంచం ఆవిష్కృతమవడాన్ని వీక్షించడానికి సిద్ధంగా ఉండండి' అంటూ ఓ క్యూట్ పోస్టర్‌ను షేర్ చేశారు. ప్రజెంట్ ఈ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కాగా.. 'ఖీచీ 100', 'మంగళవారం' వంటి సెన్సేషనల్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న కల్ట్ డైరెక్టర్ అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. చందమామ కథలు వంటి వైవిధ్యమైన చిత్రాలను నిర్మించిన బ్యానర్‌పై ప్రఖ్యాత నిర్మాత అశ్వనీదత్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు.?ఈ సినిమా ద్వారా బాలీవుడ్ బ్యూటీ రవీనా టాండన్ కూతురు రాషా తడాని టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

# యాక్షన్ డ్రామాతో రాబోతున్న రాశీ ఖన్నా

యంగ్ హీరోయిన్ రాశీ ఖన్నా తన కెరీర్‌లో ఒక గట్టి హిట్ కోసం ఎదురుచూస్తోంది. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆమెకు అదృష్టం అంతగా కలిసి రావడం లేదు. చివరగా హిందీలో 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రంతో హిట్ కొట్టి ఈ భామకు.. తెలుగులో భారీ అంచనాల మధ్య వచ్చిన తెలుసు కదా, ఉస్తాద్ భగత్ సింగ్ వంటి చిత్రాలు ప్రేక్షకులను పూర్తిస్థాయిలో మెప్పించలేకపోవడంతో, ఇప్పుడు ఆమె తన ఆశలన్నీ ఓటీటీపైనే పెట్టుకుంది. రాశీ ఖన్నా తన తదుపరి ప్రాజెక్ట్‌ను ఒక విభిన్నమైన మ్యూజికల్ యాక్షన్ డ్రామాగా ఎంచుకుంది. 'లుఖ్కే' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ క్రేజీ సిరీస్‌లో పాపులర్ ర్యాపర్ కింగ్ హీరోగా పరిచయం అవుతున్నారు. హిమాంక్ గౌర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్‌లో పాలక్ తివారి, శివాంకిత్, లక్ష్య వీర్ శరణ్ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నారు. పంజాబ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో రాశీ ఖన్నా లుక్ పర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉండబోతున్నాయని సమాచారం. పంజాబ్‌లోని ర్యాప్ మ్యూజిక్ కల్చర్, దాని వెనుక ఉన్న డ్రగ్ సిండికేట్, పగ - ప్రతీకారాల నేపథ్యంలో ఈ సిరీస్ సాగుతుంది. సంగీత ప్రపంచంలోని చీకటి కోణాలను చూపిస్తూనే, పక్కా యాక్షన్ ఎలిమెంట్స్‌తో దీన్ని రూపొందించారట మేకర్స్. సినిమాల్లో ఆశించిన సక్సెస్ రాకపోయినా, ఈ డిజిటల్ సిరీస్ ద్వారా తన సత్తా చాటాలని రాశీ ఖన్నా గట్టి పట్టుదలతో ఉంది. ఇక ఈ భారీ వెబ్ సిరీస్ డైరెక్ట్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్‌లో మే 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది. కింగ్ మార్క్ మ్యూజిక్, రాశీ ఖన్నా గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ సిరీస్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు. వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న రాశీ ఖన్నాకు 'లుఖ్కే' అయినా మంచి హిట్ ఇస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# రుక్మిణి ప్లేస్‌లో మరో యంగ్ క్రేజియస్ట్ బ్యూటీ!



విభిన్న కథలతో కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో కూడా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుని ప్రస్తుతం స్టార్ హీరోగా దూసుకుపోతున్నాడు ధనుష్. ఆయన గ్యాప్ ఇవ్వకుండా బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులు అనౌన్స్ చేస్తూ బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తున్నాడు. అలాగే ప్రస్తుతం ఈ హీరో తన 56వ చిత్రంపై కూడా ఫోకస్ పెట్టినట్లు టాక్. తమిళ దర్శకుడు తమిళరసన్ పచ్చముత్తు ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడని తెలుస్తుండగా.. ఇందులో ఫీ మేల్ లీడ్ కోసం రుక్మిణి వసంత్‌ను ఓకే చేసినట్లు టాక్ వచ్చిన విషయం తెలిసిందే. 'కాంతార', 'ఏస్', 'మదరాసి' వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ రుక్మిణి వసంత్ ప్రస్తుతం చేతులో వరుస ప్రాజెక్టులు పెట్టుకుని బిజీ అయిపోయింది. ఈ క్రమంలోనే ధనుష్ 56వ చిత్రానికి గాను డేట్ సమస్యల కారణంగా ఈ మూవీ నుంచి రుక్మిణిని తప్పించినట్లు టాక్. అలాగే ధనుష్ సరసన హీరోయిన్‌గా సారా అర్జున్‌ను లైన్‌లో పెట్టారట మేకర్స్. టాక్స్ ఫైనల్ అయితే.. దీనిపై త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ అవకాశం ఉన్నట్లు కోలీవుడ్ వర్గాల నుంచి సమాచారం.

# ప్లీజ్ ఒక్క చాన్స్ ఇవ్వండి!

తెలుగులో మెంటల్ మదిలో, చిత్రలహరి వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్ ఇప్పుడు మళ్లీ వార్తల్లో నిలిచింది. ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉన్న ఈ నటి, తన వ్యక్తిగత కారణాల వల్ల సినిమాలకు కాస్త విరామం ఇచ్చింది. అయితే, ఇప్పుడు ఆమె మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నివేదా తన కెరీర్ జోరుగా సాగుతున్న సమయంలోనే బిజినెస్ మెన్ రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడింది. అతనితో జీవితాన్ని పంచుకోవాలని నిర్ణయించుకున్న ఆమె, 2023లో సినిమాలకు దూరం అయింది. అంతేకాకుండా తన ప్రియుడితో క్లోజ్‌గా దిగిన ఫొటోలను షేర్ చేస్తూ.. కాబోయే భర్తను పరిచయం చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక పెళ్లి బంధంతో ఒక్కటికాబోతున్నట్లు కూడా హింట్ ఇచ్చేసింది. దీంతో అంతా పెళ్లి చేసుకుని సెటిల్ అయిపోతుందని భావించారు. ఈక్రమంలోనే.. విధి వైపరీత్యం వల్ల వీరిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుండి ప్రియుడితో ఉన్న ఫోటోలన్నీ తొలగించి బ్రేకప్‌పై అందరికీ హింట్ ఇచ్చేసింది. తాజాగా రజిత్ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకోవడంతో, నివేదా తన గతాన్ని వదిలేసి మళ్లీ కెరీర్ మీద దృష్టి పెట్టిందట. ప్రస్తుతం నివేదా మళ్లీ వెండితెరపై మెరవాలని ఆరాటపడుతోంది. ఇందులో భాగంగా ఆమె టాలీవుడ్‌లోని పాత మేకర్స్‌ను, దర్శకులను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,